## రిపోర్టర్లు కావలెను...

నిత్య నూతనంగా వెలుగుతూ సంచలన వార్తా కథనాలతో ముందుకు సాగుతున్న నేటి ప్రభాత సూర్య దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో అంకిత భావంతో పనిచేసే రిపోర్టర్లు కావలెను ఆసక్తి కలిగిన వారు క్రింది ఉన్న నంబర్ కి సంప్రదించగలరు

సంప్రదించవలసిన వారు

9100900931, 9100900918

గమనిక :వాట్సాప్ లో బయోడేటా పంపగలరు



నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784.


లిక్కర్ స్కాం కేసులో

## కీలక పరిణామం.. మరో ఇద్దరి అరెస్ట్..!




ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 30 ఎడిటర్ : పోలగోని రాజేష్ పేజీలు : 8, వెల రూ. 4, /- బుధవారం - 02 - జూలై - 2025


## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి

# ముహూర్తం ఫిక్స్

ఈ నెల 14న పంపిణీ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

స్మార్ట్ రేషన్ కార్డు రూపుకల్పన పూర్తి...?

కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్


ఈ నెల 14న పంపిణీ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి


స్మార్ట్ రేషన్ కార్డు రూపుకల్పన పూర్తి...?





ప్రభాత సూర్య- తెలంగాణ బ్యూరో:తెలంగాణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలి విడతలో మొత్తం 2 లక్షలకు పైగా లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అర్హత పొందిన దరఖాస్తుదారుల జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు.

రాష్ట్రంలో చాలా ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల మంజూరు నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల జారీ కోసం ఒక కేబినెట్ సబ్-కమిటీని నియమించింది. కొత్త రేషన్ కార్డుల జారీలో అవలంబించాల్సిన విధానం, అర్హతల గురించి సబ్-కమిటీ ఇచ్చిన సూచనలను ప్రభుత్వం ఆమోదించింది.



ఈ మేరకు కొత్త కార్డుల కోసం, అలాగే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను జత చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులతో పాటు మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వడపోత చేపట్టిన అనంతరం అర్హులైన వారి జాబితాను ఖరారు చేశారు. వారికి రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొసాగుతోందని.. అర్హులు ఎప్పుడైన అప్లయ్ చేసుకోవచ్చునని అధికారులు ఇది వరకే వెల్లడించారు.

ఇక కొత్తగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభల్లో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. కొత్త రేషన్ కార్డులు సరికొత్తగా బార్ కోడ్‌తో, ఈజీ యాక్సెస్ చేసేలా రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే కొత్త కార్డు స్వరూపంపై తుది నిర్ణయానికి మిగతా 2లో..



## హెచ్ఐవీ బాధితులకు కొత్తగా చేయూత పింఛన్లు


నేటి ప్రభాత సూర్య- తెలంగాణ డెస్క్: హెచ్ఐవీ బాధితులకు అండగా నిలిచేందుకు రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా బాధితులకు పెన్షన్లు మంజూరు చేశారు. మ్మొత్తం 14,084 మంది హెచ్ఐవీ బాధితులకు కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఫైల్‌పై సంతకం చేశారు. ఈనెల (జూలై) నుంచే లబ్ధిదారులు పింఛన్లు అందుకోనున్నారు. ఈ నిర్ణయం వారి వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించి, జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 34,421 మంది హెచ్ఐవీ బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్ అందుతోంది. ఇందుకోసం ప్రభుత్వం నెలకు రూ.6.93 కోట్లు ఖర్చు చేస్తోంది. 2022 ఆగస్టు తర్వాత ఈ కేటగిరీలో కొత్త దరఖాస్తులను ఆమోదించలేదు. దీంతో బాధితులు ఇటీవల మంత్రి సీతక్కను కలిసి తమకు పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ధ్రువీకరణ మిగతా 2లో..




## వారి ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలి

అధికారుల నిర్లక్ష్యంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.

హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాజేంద్రనగర్‌లోని ఓ ప్రైవేటు భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవట్లేదని ఓ పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ విజయసాయిరెడ్డి.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజేంద్రనగర్‌లోని తమ ప్రైవేటు భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని.., ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని నగరానికి చెందిన మిగతా 2లో..





## పాకిస్తాన్ కోరడం వల్లే

# కాల్పుల విరమణ

ట్రంప్ ప్రమేయం ఏ మాత్రం లేదు

విదేశాంగమంత్రి జైశంకర్


న్యూ ఢిల్లీ: పాకిస్తాన్, భారత్ యుద్ధాన్ని ఆపింది తానేనని, తాను హెచ్చరించడం వల్లే భారత్ కాల్పులకు ఒప్పుకొందని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో దేశంలోని విపక్ష పార్టీ లు మోడీ సర్కార్ ను పెద్ద ఎత్తున్న టార్గెట్ చేశాయి. ఈ నేపథ్యంలో మిగతా 2లో..

# మీ-సేవ కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్

## భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ పొందొచ్చు

తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రజల సౌకర్యార్థం అనేక సేవలను సులువు మార్గాలలో అందుబాటులోకి తెస్తోంది. ఈ క్రమంలోనే వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 2006లో సుప్రీంకోర్టు వివాహ నమోదును తప్పనిసరి చేసింది. ప్రతి ఒక్కరికి వివాహ ధృవీకరణ పత్రం చట్టబద్ధమైన గుర్తింపు, వారసత్వం, వీసా వంటివాటికి తప్పనిసరి. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా మీ-సేవ కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇకపై దరఖాస్తుదారులు వివాహ ఫోటోలు, చిరునామా, వయస్సు ధ్రువీకరణ పత్రాలతో మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నేరుగా సర్టిఫికెట్ జారీ చేస్తుంది. అలాగే, భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్లను 24 గంటల్లోనే పొందవచ్చు. ఈ సేవలతో ప్రజలకు సమయం ఆదా అవుతుంది, పారదర్శకత పెరుగుతుంది.పెళ్లి తర్వాత ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా ప్రయోజనాలు, పన్ను ప్రయోజనాలు, పెన్షన్ వంటి వాటిని పొందడానికి ఇది అవసరం. విదేశాలకు వెళ్లడానికి లేదా ఇతర దేశాలలో నివాసం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, ముఖ్యంగా స్పౌస్ వీసా కోసం వివాహ ధృవీకరణ పత్రం తప్పనిసరి.

ప్రస్తుతం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివాహాన్ని రిజిస్ట్రర్ చేసి సర్టిఫికేట్ జారీ చేస్తున్నారు. అయితే అందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లటం, స్లాట్ బుక్ చేసుకోవటం వంటి వాటి వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక నుంచి ఆ టెన్షన్ అక్కర్లలేదు. చాలా ఈజీగా మ్యారేజ్ సర్టిఫికేట్ పొందవచ్చు. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మీ-సేవ కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. సోమవారం (జూన్ 30) నాడు ఈ కొత్త సేవల కోసం మిగతా 2లో..




## బస్సు ఆలస్యం ఆ 20 మందిని కాపాడింది




పాశమైలారంలోని కెమికల్ ప్లాంట్‌లో రియాక్టర్ పేలి ఘోర ప్రమాదం జరిగింది. సుమారు 42 మంది మరణించగా, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది అంటున్నారు. ఇదిలా ఉండగా 10 నిమిషాల ఆలస్యం.. సుమారు 20 మంది కార్మికుల ప్రాణాలు కాపాడింది. అసలేం జరిగిందంటే.. బ్లాస్ట్ జరిగిన సిగాచి పరిశ్రమకు కార్మికులను తీసుకువచ్చే బస్సు.. సోమవారం 10 నిమిషాలు ఆలస్యంగా నడించింది. 20 మంది కార్మికులతో వస్తోన్న బస్సు పరిశ్రమలోకి ప్రవేశిస్తుండగానే.. పేలుడు సంభవించింది. ఆ ధాటికి బస్సు అద్దాలు ధ్వంసమై ఎనిమిది మంది కార్మికులకు గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును రివర్స్ చేసి.. వెనక్కి మళ్లించి సురక్షిత ప్రాంతంలో పార్కు చేశాడు. గాయపడ్డ ఎనిమిది మంది కార్మికులకు ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## ఉనికి కోసమే కేసీఆర్ విమర్శలు



(నేటి ప్రభాత సూర్య. పొలిటికల్ బ్యూరో) : సెంటిమెంటు రెచ్చగొట్టి మరోసారి తమ పార్టీని బతికించుకోవాలని కేసీఆర్ చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆయన చేసిన సంతకం వల్లే నేడు తెలంగాణ యొక్క జలాలను కోల్పోవాల్సి వస్తోందని ఆయన విమర్శించారు. తెలంగాణ జలాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని ఆయన స్పష్టంచేశారు. మంగళవారంనాడు ప్రజాభవన్ లో గోదావరి బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నీటి హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు. కృష్ణాలో 68 శాతం. పరివాహకం తెలంగాణలో ఉంది. 68 శాతం తెలంగాణకు ఇచ్చి మిగిలిన నీళ్ల ఏపీకి ఇవ్వాలి. కానీ 299 టీఎంసీలే. చాలని రెండుసార్లు కేసీఆర్ సంతకం పెట్టారు 299 టీఎంసీలున్నా 220కి మించి నాటి ప్రభుత్వం ఎప్పుడూ వాడుకోలేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అబద్ధాలు చెప్పడం వల్లే అధికారాన్ని కోల్పోయారని రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా 2లో..

నాటి ఆయన నిర్ణయాలే నేడు శాపంగా మారాయి

కృష్ణా జలాల కోసం కేసీఆర్ పోరాడిందెక్కడా

మీ వైఫల్యం మాపై రుద్దుతారా

జలా హక్కుల కోసం రాజీ లేని పోరు చేస్తాం

కేసీఆర్ సంతకం వల్లే నేటి ఈ దుస్థితి

బనకచర్లపై వ్యవహారంపై రేవంత్ రెడ్డి

మా వాదనతో కేంద్రం ఏకీభవించింది-మంత్రి ఉత్తమ్

# హెచ్ఐవీ బాధితులకు కొత్తగా చేయూత పింఛన్లు

మొదటి పేజీ తరువాయి

ఈనెల (జూలై) నుంచే లబ్ధిదారులు పింఛన్లు అందుకోనున్నారు. ఈ నిర్ణయం వారి వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించి, జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 34,421 మంది హెచ్ఐవీ బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్ అందుతోంది. ఇందుకోసం ప్రభుత్వం నెలకు రూ.6.93 కోట్లు ఖర్చు చేస్తోంది. 2022 ఆగస్టు తర్వాత ఈ కేటగిరీలో కొత్త దరఖాస్తులను ఆమోదించలేదు. దీంతో బాధితులు ఇటీవల మంత్రి సీతక్కను కలిసి తమకు పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ధ్రువీకరణ ఆధారంగా కొత్తగా 14,084 మందికి పెన్షన్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. వీరికి ఈ నెల నుంచే రూ.2,016 చొప్పున పెన్షన్ అందించనున్నారు.

పెన్షన్ల పంపిణీ.. ఓ లబ్దిదారుని ఇంట్లో కాఫీ పెట్టిన సీఎం

ఈ కొత్త పెన్షన్ల మంజూరుకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.28.40 కోట్లు ఖర్చు చేయనున్నట్లు సెర్ప్ వర్గాలు వెల్లడించాయి. కొందరు హెచ్ఐవీ బాధితులు పూర్తిస్థాయిలో పనిచేయలేని స్థితిలో ఉండటం, వారికి నెలనెలా వైద్య ఖర్చులు ఆర్థిక భారాన్ని మోపుతుండటాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పేదరికంతో బాధపడుతున్న హెచ్ఐవీ బాధితులకు చేయూత పథకం కింద ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది.

2022 ఆగస్టు తర్వాత హెచ్ఐవీ కేటగిరీలో కొత్త పింఛన్ల మంజూరు నిలిచిపోయింది. తాజాగా, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా నమోదైన 14,084 మందికి అర్హతలు నిర్ధారించిన అనంతరం సెర్ప్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యాయి. అయితే, కొన్ని జిల్లాల్లో కొత్తగా ఒక్కరు కూడా హెచ్ఐవీ బాధితులు నమోదు కాలేదని నివేదికలు చెబుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, గద్వాల, మంచిర్యాల, మెదక్, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, రంగారెడ్డి జిల్లాల్లో కొత్తగా ఒక్కరూ నమోదు కాలేదు.

# వారి ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలి

మొదటి పేజీ తరువాయి

అటువంటి అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజేంద్రనగర్‌లోని తమ ప్రైవేటు భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని.., ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని నగరానికి చెందిన సయ్యద్ రహీమున్నీసా సహా మరో ఏడుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది.

విచారణలో భాగంగా పిటిషన్ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ విజయసాయి రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోటం ఏందని అధికారులను ప్రశ్నించారు. అటువంటి అధికారుల ఫోటోలను ప్రజలందరూ చూసే విధంగా ట్యాంక్ బండ్‌పై ప్రదర్శించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని స్టాండింగ్ కౌన్సిల్ పేర్కొంది. జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం టాస్క్ ఫోర్స్ అధికారులకు ఉత్తర్వులు పంపించామని అంటున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులేమో పోలీసుల నుండి భద్రత లేదని, తమకు సహకారం అందడం లేదని చెబుతున్నారు. ఇది శాంతిభద్రతల సమస్య అని పోలీసులు చెబుతున్నారు. ఇలా అందరూ చేతులు దులుపుకుంటే ఎలా?' అంటూ హైకోర్టు ధర్మాసనం అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం, బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేయడం పట్ల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వచ్చే వాయిదాలోగా పిటిషనర్ ఇచ్చిన వినతి పత్రంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ ఘటన అక్రమ నిర్మాణాల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను, అధికారుల నిర్లక్ష్యాన్ని మరోసారి స్పష్టం చేసింది. హైకోర్టు వ్యాఖ్యలు అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

# పాకిస్తాన్ కోరడం వల్లే కాల్పుల విరమణ

మొదటి పేజీ తరువాయి



నాలుగు రోజుల పాటు ఈ ఆపరేషన్ జోరుగా కొనసాగింది. అయితే ఉన్నట్లుండి ఐదో రోజు భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. దీంతో మరో వివాదం మొదలైంది. భారత్-పాక్ కాల్పుల విరమణకూ, అమెరికాకూ సంబంధం లేదంటూ మనం చెప్తుంటే, ట్రంప్ మాత్రం తానే వాణిజ్యాన్ని అడ్డుపెట్టి యుద్ధం ఆపానని చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో భారత్ ఇవాళ మరో కీలక సాక్ష్యం బయటపెట్టింది. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతున్న క్రమంలో అనూహ్యంగా సీజ్ ఫైర్ ఒప్పందం జరగడానికి ముందు వార్ రూమ్ లో చోటు చేసుకున్న పరిణామాల్ని విదేశాంగమంత్రి జైశంకర్ మంగళవారంనాడు బయటపెట్టారు. పాకిస్తాన్ పై భారత్ దాడులు చేస్తున్న సమయంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత ప్రధాని మోడీకి ఫోన్ చేశారని ఆయన తెలిపారు. ఆ సమయంలో తాను కూడా అదే రూమ్ లో ఉన్నట్లు జైశంకర్ తెలిపారు. మీరు యుద్ధం ఆపకపోతే పాకిస్తాన్ మీపై తీవ్రంగా దాడులు చేయబోతోందని జేడీ వాన్ భారత ప్రధాని మోడీకి తెలిపినట్లు జైశంకర్ వెల్లడించారు. దీనికి కౌంటర్ గా తాము కూడా ప్రతీకార దాడులు చేస్తామని ప్రధాని మోడీ వాన్స్ కు చెప్పేశారన్నారు. మే 9న పాకిస్తాన్ తమపై భారీగా దాడులు చేసిందని, అయితే తాము కూడా అంతే దీటుగా వాటిని తిప్పికొట్టామని జైశంకర్ వెల్లడించారు. ఆ తర్వాతి రోజు మళ్లీ అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి మార్కో రూబియో ఫోన్ చేసి పాకిస్తానీయులు మీతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారన్నారు. ఆ మధ్యాహ్నం తరువాత, పాకిస్తాన్ సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ కాశిఫ్ అబ్దుల్లా నేరుగా భారత లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్‌కు ఫోన్ చేసి కాల్పుల విరమణ కోరారన్నారు. దీంతో కాల్పుల విరమణకు తాము కూడా అంగీకరించినట్లు జైశంకర్ వెల్లడించారు. ఇందులో ట్రంప్ చెబుతున్నట్లు జోక్యం కానీ, వాణిజ్యాన్ని అడ్డుపెట్టి హెచ్చరికలు చేసిందీ లేదన్నారు.

## చరిత్రలో తొలిసారి.. సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో
# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!

**సిబ్బంది నియామకాలు, ప్రమోషన్లలో కొత్త విధానం**

**ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం కోటా కేటాయింపు**

**జూన్ 23 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్**



దేశ అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు చరిత్రలో ఒక కీలకమైన, చారిత్రక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు తొలిసారిగా, తన సిబ్బంది నియామకాలు మరియు పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు రిజర్వేషన్ల విధానాన్ని అధికారికంగా అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా సుప్రీంకోర్టు ఒక బలమైన ముందడుగు వేసినట్లయింది. ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ జూన్ 24న సుప్రీంకోర్టు ఒక అంతర్గత సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ ప్రకారం, రిజర్వేషన్ల విధానం జూన్ 23, నుంచే అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. దీని ప్రకారం, కోర్టులో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేసే పోస్టుల్లో ఎస్సీ వర్గాలకు 15 శాతం, ఎస్టీ వర్గాలకు 7.5 శాతం కోటా వర్తిస్తుంది. ఈ రిజర్వేషన్ల అమలు కోసం రూపొందించిన 'మోడల్ రిజర్వేషన్ రోస్టర్', సంబంధిత రిజిస్టర్ల వివరాలను కోర్టు అంతర్గత నెట్‌వర్క్ అయిన 'సుప్‌నెట్'లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ రిజర్వేషన్ విధానం సుప్రీంకోర్టులోని రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్లు, జూనియర్ కోర్టు అసిస్టెంట్లు, ఛాంబర్ అటెండెంట్లు వంటి పలు స్థాయిల్లోని పోస్టులకు వర్తించనుంది. ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించేందుకు కూడా చర్యలు తీసుకున్నారు. విడుదల చేసిన రిజర్వేషన్ జాబితాలో ఏవైనా లోపాలు ఉన్నాయని భావిస్తే, సిబ్బంది తమ అభ్యంతరాలను నేరుగా రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) దృష్టికి తీసుకురావచ్చని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయి హయాంలో ఈ చారిత్రక నిర్ణయం వెలువడటం గమనార్హం. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని అధిష్టించిన రెండో వ్యక్తిగా జస్టిస్ గవాయి చరిత్ర సృష్టించారు. ఆయన పదవీకాలంలోనే అత్యున్నత న్యాయస్థానంలో రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఉనికి కోసమే కేసీఆర్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి



గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అబద్ధాలు చెప్పడం వల్లే అధికారాన్ని కోల్పోయారని రేవంత్ రెడ్డి అన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారని ఎద్దేవా చేశారు. అనంతరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులే దొరకలేదని రేవంత్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ పునరుజ్జీవనం కోసం ఆ పార్టీ నేతలు తాపత్రయ పడుతున్నారని పేర్కొన్నారు. అందుకోసమే నీళ్ల సెంటిమెంట్‌ను వాడుకోవాలని చూస్తున్నారంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. నీళ్ల సెంటిమెంటే బీఆర్ఎస్ పార్టీని బతికిస్తోందని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారని అన్నారు. అందుకోసం పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబుతోపాటు తెలంగాణ ప్రభుత్వాన్నీ భూతాలుగా చూపుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కూర్చొని క్షుద్రపూజలు చేసినట్లుగా ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. క్షుద్ర పూజలు చేసే ఫామ్ హౌస్ నాయకుడి పార్టీకి జీవనాధారం ఇదొక్కటే అనుకుంటున్నారన్నారు. అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు.

గత ప్రభుత్వంలో నీటి హక్కుల కోసం చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో గత ప్రభుత్వ నిర్ణయాలు మనకు గుదిబండగా మారాయని వివరించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాజెక్టులను గత ప్రభుత్వం పూర్తి చేయలేదని గుర్తు చేశారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించారన్నారు. ఈ 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని 2015లో నాటి సీఎం కేసీఆర్ సంతకం చేశారని వివరించారు. తెలంగాణ ప్రజల నీటి హక్కులను కాపాడాల్సి ఉందన్నారు రేవంత్ రెడ్డి. నీటితో తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉందని గుర్తుచేశారు. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు శాపంగా మారాయన్నారు. నీళ్లలో జరిగిన అన్యాయమే ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది అయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ జలాల విషయంలో రాజీ పడేది లేదని కుండబద్దలు కొట్టారు సీఎం. నీళ్ల కోసం సాంకేతికంగా, రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నీటి పారుదల శాఖను కేసీఆర్, హరీష్‌రావు చూశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అంతా భావించారని.. కానీ వాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారంటూ నిప్పులు చెరిగారు.

అలాగే 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే తమకు ఏ అభ్యంతరం లేదనీ సంతకం చేశారన్నారు. 299 టీఎంసీలు సరిపోతాయని కేసీఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారని మండిపడ్డారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం సైతం మొగ్గు చూపలేదన్నారు. ఏపీ పూర్తి చేసిన ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత -చేవెళ్లను చేపట్టారన్నారు. ప్రాణహిత - చేవెళ్లను పక్కన పెట్టి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను చేపట్టారని వివరించారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టుతో 168 టీఎంసీలు మాత్రమే ఎత్తి పోశారని గుర్తు చేశారు. 168 టీఎంసీలు ఎత్తి పోసేందుకు రూ.7వేల కోట్ల కరెంట్ బిల్లు ఖర్చయిందని వివరించారు. ఎత్తి పోసిన 168 టీఎంసీల్లో మళ్లీ 112 టీఎంసీలు వృథాగా కిందకు వదిలారన్నారు. చచ్చిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను బీఆర్ఎస్ నేతలు ఎత్తుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

ఏపీని బూచిగా చూపి పార్టీని బతికించుకునేందుకు ఫామ్ హౌస్‌లో క్షుద్ర పూజలు చేశారని ఆరోపించారు. గత 10 ఏళ్లలో 220 టీఎంసీలకు మించి సద్వినియోగం చేసుకోలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే మన నీటి హక్కులను సద్వినియోగం చేసుకునే వాళ్లమన్నారు. కృష్ణా జలాల హక్కుల కోసం కేసీఆర్ ఏనాడూ పోరాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

బనకచర్లపై మా వాదనతో కేంద్రం ఏకీభవించింది-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.


ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై తెలంగాణలోని ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్న వైఖరిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని తెలిపారు. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు.

గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి
# ముహూర్తం ఫిక్స్

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఇప్పటికే కొత్త కార్డు స్వరూపంపై తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే స్మార్ట్ కార్డు నమూనాను ప్రభుత్వం విడుదల చేయబోతున్నట్లు సమాచారం. ఈ స్మార్ట్ కార్డులు ఏటీఎం కార్డు సైజులో ఉండనున్నాయి. ఒక వైపు ముఖ్యమంత్రి ఫోటో, మరొక వైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటో, మధ్యలో తెలంగాణ ప్రభుత్వ లోగో ఉండేలా వీటిని డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.




ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలి విడతలో మొత్తం 2 లక్షలకు పైగా లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అర్హత పొందిన దరఖాస్తుదారుల జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. రాష్ట్రంలో చాలా ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల మంజూరు నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల జారీ కోసం ఒక కేబినెట్ సబ్-కమిటీని నియమించింది. కొత్త రేషన్ కార్డుల జారీలో అవలంబించాల్సిన విధానం, అర్హతల గురించి సబ్-కమిటీ ఇచ్చిన సూచనలను ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కొత్త కార్డుల కోసం, అలాగే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను జత చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులతో పాటు మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వడపోత చేపట్టిన అనంతరం అర్హులైన వారి జాబితాను ఖరారు చేశారు. వారికి రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొసాగుతోందని.. అర్హులు ఎప్పుడైన అప్లయ్ చేసుకోవచ్చునని అధికారులు ఇది వరకే వెల్లడించారు.

ఇక కొత్తగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభల్లో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. కొత్త రేషన్ కార్డులు సరికొత్తగా బార్ కోడ్‌తో, ఈజీ యాక్సెస్ చేసేలా రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే కొత్త కార్డు స్వరూపంపై తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే స్మార్ట్ కార్డు నమూనాను ప్రభుత్వం విడుదల చేయబోతున్నట్లు సమాచారం. ఈ స్మార్ట్ కార్డులు ఏటీఎం కార్డు సైజులో ఉండనున్నాయి. ఒక వైపు ముఖ్యమంత్రి ఫోటో, మరొక వైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటో, మధ్యలో తెలంగాణ ప్రభుత్వ లోగో ఉండేలా వీటిని డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# టెక్నాలజీతో ఏపీని నేర రహిత రాష్ట్రంగా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసు శాఖకు దిశానిర్దేశం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్లిష్టమైన కేసులను సైతం ఎలా ఛేదించవచ్చో వివేకానంద రెడ్డి హత్య కేసే నిరూపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలో నిర్వహించిన 'ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఆయన, శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా చంద్రబాబు తిప్పికొట్టారు. "వివేకా హత్య కేసులో నాపై బురద చల్లాలని చూశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ దారుణంగా విమర్శించారు. కానీ, సీబీఐ దర్యాప్తులో గూగుల్ టేకౌట్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడటంతోనే అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి" అని ఆయన గుర్తు చేశారు. తప్పులు చేసి, వాటిని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించే వారి ఆటలు ఇక సాగవని, సాంకేతిక పరిజ్ఞానంతో అలాంటి వారిని సులభంగా పట్టుకోవచ్చని అన్నారు. ఇటీవల తెనాలిలో మాజీ ముఖ్యమంత్రి రౌడీ షీటర్లకు సంఘీభావం తెలపడాన్ని, పల్నాడు జిల్లా పర్యటనలో జరిగిన ఘటనలను ఆయన ప్రస్తావిస్తూ విమర్శించారు. రాష్ట్రంలో నేరాలకు పాల్పడే వారిని కఠినంగా అణచివేస్తామని చంద్రబాబు హెచ్చరించారు. "ఇష్టానుసారంగా గంజాయి అమ్మడం, పండించడం, సేవించడం వంటివి చేస్తే సహించేది లేదు. ఆడబిడ్డల జోలికి వస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు. అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచుతామని, తప్పు చేసిన వారిని ఆధారాలతో సహా పట్టుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రపంచస్థాయిలో రాణించాలని చంద్రబాబు ఆకాంక్షించారు. "గతంలో ఐటీని ప్రోత్సహించాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు వారి సత్తాను ప్రపంచానికి చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఎలాగో, ఇక్కడ క్వాంటం వ్యాలీ అలా ఉండాలి" అని ఆయన తన దార్శనికతను వివరించారు. 'స్థానికంగా పనిచేస్తూ, ప్రపంచస్థాయిలో ఆలోచించాలి' అనే నినాదంతో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. నేరాల నియంత్రణ, వేగవంతమైన దర్యాప్తు కోసం ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన '4 సైట్ ఏఐ' సంస్థలు సంయుక్తంగా ఈ హ్యాకథాన్‌ను నిర్వహించాయి. ఇందులో 160కి పైగా బృందాలు పాల్గొన్నాయి. ముఖ్యమంత్రి ఈ బృందాలతో ముచ్చటించి, వారి ఆలోచనలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు

# మీ-సేవ కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్

సోమవారం (జూన్ 30) నాడు ఈ కొత్త సేవల కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థను ప్రారంభించారు.

మ్యారేజ్ సర్టిఫికేట్ పొందడానికి రూ. 200 రుసుముతో మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ తర్వాత వధూవరుల వివాహ ఫోటోలు, ఆధార్ కార్డులు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షుల ఆధార్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలన్నీ అప్‌లోడ్ చేసి వాటిని పరిశీలించిన తర్వాత అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. ఇకపై వివాహ ధృవీకరణ పత్రాన్ని (మ్యారేజ్ సర్టిఫికెట్) మీ-సేవ ద్వారా కూడా పొందవచ్చు. దరఖాస్తుదారులు వివాహ ఫోటోలు, చిరునామా రుజువు, వయస్సు ధ్రువీకరణ పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకుంటే సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు (%ూ=ూ%) నుంచి మ్యారేజ్ సర్టిఫికెట్‌ను నేరుగా జారీ చేస్తారు. ఇది వివాహ నమోదు ప్రక్రియను సరళీకృతం చేయటంతో పాటుగా నూతన వధూవరులకు సమయాన్ని కూడా ఆదా చేస్తుంది.

ఇదే కాకుండా ఏదైనా భూమికి సంబంధించిన తాజా మార్కెట్ విలువను పొందడానికి ఇకపై మీ-సేవ లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లోనే పరిశీలించి మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్‌ను జారీ చేస్తుంది. ఈ సదుపాయం నిర్మాణ రంగం, స్థిరాస్తి వ్యాపారులకు, అలాగే భూమి కొనుగోలుదారులు, విక్రేతలకు ఎంతో ఉపయోగపడనుంది. ఇది పారదర్శకతను పెంచి, అనవసరమైన జాప్యాన్ని తగ్గిస్తుంది.

సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈ తాజా సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర డిజిటల్ గవర్నెన్స్‌లో ఇదొక కీలక అడుగు. ఇప్పటికే మీ-సేవలో ఆర్‌టీఏ (రవాణా శాఖ), పాన్ (పాన్ కార్డులు), ఇసుక బుకింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి, టీ-ఫైబర్ నెట్‌వర్క్‌ను విస్తరించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అదనపు మీ-సేవ కియోస్క్‌లను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.



## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం.



మందమర్రి :నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి.జులై 1..రామకృష్ణాపూర్, జూలై 1: సమాజ రక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. మంగళవారం డాక్టర్స్ డేను పురస్కరించుకొని స్థానికంగా సేవలందిస్తున్న పలువురు వైద్యులను క్లబ్ తరఫున శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ, "మారుమూల ప్రాంతాల్లో కనీస సదుపాయాలు లేకున్నా వైద్యులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రాణాలను కాపాడడంలో వారు ఎల్లప్పుడు ముందుంటారు. వారి సేవలు నిస్వార్థమైనవిగా, ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి" అని ప్రశంసించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మందమర్రి: నాణ్యమైన పనిముట్లు అందించాలి



మందమర్రి, నేటి ప్రభాత సూర్య జూలై 1:మందమర్రి సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో 7వ స్ట్రక్చర్ సమావేశం సోమవారం జీఎం దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుర్తింపు సంఘంతో జరిగిన సమావేశంలో కార్మికుల రక్షణ కోసం నాణ్యమైన పరికరాలు, కోల్ బిట్లు సకాలంలో అందించాలని ఆయన ఆదేశించారు.కార్మికుల కుటుంబాలకు కేటాయించిన క్వార్టర్లకు అన్ని రకాల మరమ్మతులు చేపట్టాలని సమావేశంలో బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ వినతిపత్రం ద్వారా తెలియజేశారు. కార్మికుల సౌకర్యాలు, భద్రతపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని నేతలు కోరారు.

## జైపూర్: వేలాలలో

## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా

వైభవంగా నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశం భక్తుల సందడి



మందమర్రి. నేటి ప్రభాత సూర్య..జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ ఉత్సవంలో ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పెద్ద పట్నాలు వేసి అగ్నిగుండాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులను అగ్నిగుండాలలో ప్రవేశింపజేసిన ఈ దృశ్యం అట్టహాసంగా జరిగింది. దేవదర్శనానికి దూరదూరాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణం తిలకించారు. ఆలయ పరిసర ప్రాంతం పూర్తిగా భక్తజన సంద్రంగా మారింది.

## ప్రతి దరఖాస్తు క్షుణ్ణముగా పరిశీలన కలెక్టర్



మందమర్రి. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి.జులై 1..మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పేర్కొన్నది ఏమిటంటే ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును పూర్తి పరిశీలనతో పరిగణనలోకి తీసుకొని త్వరితగతిన పరిష్కారం కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం సోమవారం, మంచిర్యాల కలెక్టరేట్ లో జరిగింది. కలెక్టర్తో పాటు బెల్లంపల్లి ఆర్డీవోలు శ్రీనివాసరావు మరియు హరికృష్ణ పాల్గొన్నారు. వారు ప్రత్యక్షంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొనగా, మొత్తం 38 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ చర్యల ద్వారా ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు పాలన యంత్రాంగం సిద్దంగా ఉందని అర్థమవుతుంది..

## సమాజంలో పవిత్రమైన వృత్తి వైద్య వృత్తి



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జులై 1) సమాజంలో అత్యంత పవిత్రమైన వృత్తి వైద్య వృత్తిని టిడిపి రాష్ట్ర నాయకులు పొట్ట బత్తుల విజయ్ కుమార్, డాక్టర్ డి.రమేష్ లు పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండలం పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య అధికారులకు వివిధ సంఘాల యువకులు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా పలువురు, నాయకులు సంఘ కార్యకర్తలు కేక్ కట్ చేసి శాలువాలతో జాతీయ వైద్య వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా గొడ కొండ్ల గ్రామ పరిధిలోని యాపిల్ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పొట్ట బత్తుల విజయకుమార్ ను, పద్మావతి ఆసుపత్రి డాక్టర్ డి,రమేష్ ను,లైఫ్ స్టార్ట్ ఆసుపత్రి డాక్టర్ ప్రభాకర్ ను లౌక్య శ్రీ ఆసుపత్రి డాక్టర్ రాజేష్ లను వీరితో పాటు పలు గ్రామాల ఆర్ఎంపీలను, ప్రభుత్వ వైద్య అధికారులను వివిధ గ్రామాల ప్రజలు వివిధ సంఘాల నాయకులు వారిని కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైద్యులు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని మానవతా దృక్పథంతో చేసే సేవలు ప్రజల ప్రాణాలను కాపాడే వృత్తి కేవలం వైద్య వృత్తి మాత్రమేనని వారు పేర్కొన్నారు. సమాజంలో మానవత్వాన్ని స్పృశించే విధంగా వైద్య వృత్తిలో కొనసాగుతున్న డాక్టర్లు ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని పనులు కోరారు. ఈ కార్యక్రమంలోశ్రీనివాస్ రెడ్డి, గండేటి శివ, , దుబ్బ శ్రీకాంత్, బండారి కృష్ణ, గ్యార ఓంకార్, రాఘవేందర్, రాజు, సాయి, చింతపల్లి ప్రెస్ రిపోర్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు, పలు సంఘాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డుపై మృతి చెందిన కుక్కను తొలగించిన కానిస్టేబుల్ సుధీర్

మానవత్వం చాటుకున్న పోలీసు



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి., జూలై 1: జైపూర్ మండలంఇందారం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక కుక్క మృతి చెందింది.ఆ దృశ్యాన్ని గమనించిన కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సుధీర్, తన డ్యూటీకి వెళ్తుండగా అక్కడి చేరుకుని మృత కుక్క శవాన్ని రహదారి నుండి తొలగించి పక్కకు పెట్టారు. రద్దీగా ఉండే ఈ రహదారిపై మరిన్ని వాహనాల కింద అది నుజ్జునుజ్జు కాకుండా చూడటం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు.సాధారణంగా ఊహించని సందర్భాల్లో కూడా కర్తవ్య నిబద్ధతతో పాటు మనసున్న మనిషిగా నడచుకున్న కానిస్టేబుల్ సుధీర్ చర్యకు స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## మందమర్రి పోలీసుల అద్భుత ప్రతిభ: పోర్టల్‌తో ప్రజా సేవలో మరో మైలురాయి!

07 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేత



మందమర్రి:నేటి ప్రభాత సూర్య. జులై 1. ప్రజల ఆస్తుల పరిరక్షణే తమ ప్రథమ కర్తవ్యమని చాటుతూ, మందమర్రి పోలీసులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అద్భుతమైన ఫలితాలను సాధించారు. రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన %జజు×=% (సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 197 పోగొట్టుకున్న మరియు చోరీకి గురైన మొబైల్ ఫోన్లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.ఇటీవల రికవరీ చేసిన ?1.2 లక్షల విలువైన 07 మొబైల్ ఫోన్లను మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి గారు మంగళవారం నాడు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆస్తులను కాపాడటంలో మరియు నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..."రామగుండం పోలీస్ కమిషనర్ , మంచిర్యాల డిసిపి గార్ల మార్గనిర్దేశంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో %జజు×=% ఫిర్యాదుల కొరకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాము. మందమర్రి స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు పోర్టల్‌లో 280 ఫిర్యాదులు నమోదు కాగా, మా బృందాల కృషితో 197 ఫోన్లను రికవరీ చేసి, వాటి యజమానులకు అప్పగించాము. మిగిలిన ఫోన్లను కూడా త్వరలోనే స్వాధీనం చేసుకుంటాము. ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగం. దానిని పోగొట్టుకున్నప్పుడు ప్రజలు పడే ఆవేదనను మేము అర్థం చేసుకోగలం. అందుకే, టెక్నాలజీ సహాయంతో వారికి సత్వర సేవలు అందించడమే మా లక్ష్యం," అని తెలిపారు.- మీ ఫోన్‌కు పోలీస్ రక్షణ పోర్టల్ అనేది పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఫోన్లను గుర్తించడానికి అత్యంత శక్తివంతమైన సాధనం. ఈ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయగానే, ఆ ఫోన్ నంబర్ బ్లాక్ చేయబడుతుంది. దీనివల్ల దేశంలో ఏ నెట్‌వర్క్‌లోనూ ఆ ఫోన్ పని చేయదు. ఇది దొంగలకు ఫోన్‌ను ఉపయోగించడం అసాధ్యంగా మార్చి, ఫోన్ల రికవరీని సులభతరం చేస్తుంది.ప్రజలకు విజ్ఞప్తి:ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా అది దొంగతనానికి గురైనా, ఏమాత్రం ఆందోళన చెందకుండా వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలి: వెంటనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ ఫోన్‌ను బ్లాక్ చేయండి. అదేవిధంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తక్కువ ధరకు మొబైల్ ఫోన్లు అమ్మినట్లయితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని అటువంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.తమ మొబైల్ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ, మందమర్రి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల నిబద్ధత మరియు కృషి తమకు ఎంతో భరోసాని ఇచ్చిందని వారు పేర్కొన్నారు.ప్రజల భద్రత, వారి ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా మందమర్రి పోలీస్ పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. మొబైల్ రికవరీలో కీలకపాత్ర పోషించిన టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ని ఈ సందర్భంగా సిఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం ప్రజల జాగ్రత్త విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.



ఇబ్రహీంపట్నం, నేటి ప్రభాత సూర్య జూన్ 1:ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద కంచె లేని ట్రాన్సఫార్మర్. చుట్టూ చెట్లు పెరిగి ప్రమాదం పొంచి ఉంది. ప్రధాన రహదారి కావడం జనసంచారం ఎక్కువగా ఉంటుంది. విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స ఫార్మర్ ఏర్పాటు చేసారు కానీ చుట్టూ కంచె వేయడం మరిచారు. ప్రధాన రోడ్డు పక్కన, దేవాలయం ఉండడంతో నిత్యం దైవదర్శనానికి పదుల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. దీనిపై సంబంధిత విద్యుత్తు అధికారులు తక్షణం స్పందించి ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోక ముందే ట్రాన్సఫార్మర్ వద్ద చెట్లను తొలగించి కంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జులై 9న దేశా వ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

జులై 9న స్కూల్లో వంట బందు.



ఇబ్రహీంపట్నం, నేటి ప్రభాత సూర్య,జోన్ ఇంచార్జ్ (జూలై 1) తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం ఎంఈఓ హిర్యానాయక్ కు మంగళవారం సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన కార్మికులు 25 సంవత్సరాలుగా ఈ పథకంలో పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు భద్రత బెనిఫిట్ వంటివి ప్రభుత్వము కల్పించడం లేదు కాబట్టి వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 10,000 వేతనం ఇస్తానని చెప్పారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా సమస్యలను నెరవేర్చడం లేదు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలులకు అక్షయపాత్రకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుంది,కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి మా పథకాన్ని నీరు కరుస్తున్నారు. కాబట్టి మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికులంతా ఏకం చేసి పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. జూలై 9 జరిగే దేశా వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలి. స్కూల్లో వంట బందు పెట్టి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశా, మండల కన్వీనర్ సిహెచ్ బుగ్గరాములు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు జి బాలామణి, భవన నిర్మాణ రంగం నాయకులు వి సంతోష్ కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు సుఖమ ప్రేమలత రాధ తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన సేవ చేస్తేనే చక్కని గుర్తింపు - లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ

సమాజంలో ప్రజలకు ఏది అవసరమో గుర్తించి వారి అవసరాలు తీర్చడమే లక్షంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల వ్యయం తో జ్ఞానసరస్వతి దేవాలయం లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఆలయం శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి పై ఉండడం, ఆలయానికి అనుబంధం గా అనాథ బాలురను చేరదీసి వారిని సంరక్షిస్తున్న బాల కల్యాణ ఆశ్రమం ఉండడం, కమిటీ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమమునకు చేయూతగా నీటి అవసరం గుర్తించి కమిటీ సభ్యుల కోరిక మేరకు క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షులందరి సహాయంతో లక్షరూపాయలు ప్రోగుచేసి ఈ శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత అధ్యక్షులు రాధారెడ్డి పదవీ కాలం ఈరోజు అనగా జూన్ 30వ తేది తో అయిపోవడం, అధ్యక్షులు గా చివరి రోజును లక్ష్య రూపాయల వ్యయం తో ఒక పెర్మనెంట్ ప్రాజెక్ట్ తో ముగింపు చేయడం అభినందనీయమని రాధా రెడ్డి ని అభినందించారు. ఈ కార్యమానికి ఆర్థికంగా సహకరించిన దాతలను క్లబ్ కార్యవర్గం ఘనంగా సత్కరించారు. అందరికీ ఉపయోగ పడే చక్కని సేవా కార్యక్రమానికి నాయకత్వంవహించి సభ్యులతో డబ్బులు సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఆలయ నిర్వాహకులు క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో అధ్యక్షులు రాధా రెడ్డి తో పాటు కార్యదర్శి వాస లక్ష్మి, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, కాబినెట్ సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి, వాస రాఘవేందర్, రామ చంద్ర రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి శైలజ, లక్ష్మి, రజని, స్వరూప, భాగ్యలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆకారపు విశ్వనాథం, దొడ్ల నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు.

## బడా సంస్థలతో స్వర్ణకారుల పొట్ట కొట్టొద్దు - స్వర్ణకారసంఘం

బడా సంస్థలకు గ్రామీణ ప్రాంతాలలో సైతం అనుమతులు ఇచ్చి స్వర్ణకారుల పొట్టలు కొట్టవద్దని స్వర్ణకార సహకార సంఘం సభ్యులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మలబార్ గోల్డ్ సంస్థ ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు ఈరోజు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కులవృత్తులపై ఆధారపడే మమ్మల్ని ఇలాంటి బడ కార్పొరేట్ సంస్థలు వచ్చి చాలామంది స్వర్ణకారులు జీవనోపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇట్టి కార్పొరేట్ సంస్థను మూసివేయాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు రవీంద్రాచారి, నాగర్ కర్నూల్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు ప్రతాప్ చారి, ప్రధాన కార్యదర్శి బోమ్మోజు రాజు చారి, ఉపాధ్యక్షులు కొన్నాల శ్రీనివాసాచారి, దొంతోజు శేఖర్ ఆచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరోజు వేణు చారి, అశోక్ ఆచారి, వరప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా సభలు , ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ డి.జానకి

పాలమూరు జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జూలై 1 నుండి 31 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నాయని జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం మీడియాకు తెలిపారు.ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపారు

## భగవంతుడు జన్మనిస్తే పునర్జన్మనిచ్చేది వైద్యుడు... ప్రాణం కాపాడే పోరాట యోధులను

### సన్మానించుకోవడం గొప్పవరం... మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్....

భగవంతుడు జన్మనిస్తే ఆపద, ప్రాణాపాయ సమయంలో పునర్జన్మనిచ్చేది వైద్యుడిని మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం పేర్కొంది... వైద్యులు అందిస్తున్న నిస్వార్థ అంకిత భావానికి ప్రతి ప్రాణం కాపాడేందుకు పోరాడే యోధులను డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఆవీన్ సనార్ వాస్కులర్ సర్జన్ ను, మరియు సీనియర్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ జాజును మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ యజ్ఞ డి ఎం ఎస్ మరియు మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వైద్యులు వైద్య సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతిని పురస్కరించుకోని డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. భగవంతుడు మనిషికి జన్మనిస్తే ఆపద సమయంలో ప్రాణాపాయ స్థితిలో నిస్వార్ధంగా అంకితభావంగా ప్రతి ప్రాణం కాపాడేందుకు కత్తి చేతులు పట్టుకుని ప్రాణాలు కాపాడేందుకు పోరాటి యోధులు వైద్యులు అని కొనియాడారు... అది కేవలం ఆపరేషన్ కాదు భగవంతుడు ప్రాణాన్ని కాపాడేందుకు మరో అవకాశం వైద్యులకు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు.. వైద్యుల్ల త్యాగం కృషి వెలకట్టలేనిదని వారు చెప్పారు.. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ తరపున ప్రతి వైద్యునికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, డాక్టర్ యజ్ఞ డిఎంఎస్ , సెంటర్ హెడ్ స్వామి, మెడికల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు...

## ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..

### జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.

మంగళవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం పెయింటింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు గుడేల్లి రాజు ,జెల్లంపల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతు, కార్మిక హక్కులను కాలరాస్తూ ,కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, బడా కార్పొరేట్లకు అనుగుణంగా మార్చే విధంగా నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికులకు అన్యాయం చేసే విధంగా ముందుకు సాగుతుందని అన్నారు. కార్మికుల వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని, కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెల్లంపల్లి శ్రీను, పట్ల సురేష్ , గుండె రామ్ చందర్, జెల్లంపల్లి బిక్షపతి, జెల్లంపల్లి నాగరాజు, గుండె యాకన్న ,మంద మహేష్, మంద ప్రవీణ్, ఎండి యూసఫ్ ఖాన్, జెల్లంపల్లి చోటు ,సౌరపు మణికంఠ , తేళ్ల ఆనంద్, మేడి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ పక్కన్న ఉన్న చిరు వ్యాపారులకులిప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించిలిఆ తర్వాతనే వారిని అక్కడి నుండి ఖాళీ చేయించాలి

నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం పక్కన్న అనేక సంవత్సరాల నుండి చిరు వ్యాపారులు అక్కడే జీవనోపాధి వెళ్లదిస్తున్నారని, వారిని ఇప్పటికి ఇప్పుడు ఖాళీ చేసి వెళ్ళమని అంటే ఎలా వెళ్తారని బిఎస్పీ రాష్ట్ర మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్ లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ పక్కన్న రొట్టెలు కొట్టుకునే వాళ్ళు, టీ షాప్ వాళ్ళు, పాన్ షాప్ వాళ్ళు, చిరుతిళ్ళ వ్యాపారులు ఇలా రకరకాల చిరు వ్యాపారులు ఉన్నారని తెలిపారు. ఆ చిరు వ్యాపారులను నూతన రోడ్డు నిర్మాణం పేరుతో వారికున్న కట్టెల కుటీరాలను మున్సిపల్ సిబ్బంది తొలగించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. నూతన రోడ్డు నిర్మాణాన్ని చిరు వ్యాపారులు అడ్డుకోరని, అట్లాగే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించాలని కోరారు. ఈ చిరు వ్యాపారులు ప్రతిరోజూ 70/-రూలు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీకి తై బజార్ కూడా కడుతున్నారని గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపకుండా ప్రభుత్వం చిరుప్యారులపై నిర్లక్ష్యం వహిస్తే, మున్సిపల్ ఆఫీస్ ఎదుట పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


## అల్వాల రైతు వేదికలో "రైతు నేస్తం"..వీడియో కాన్ఫరెన్స్.



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 1):కేశంపేట్ మండలం అల్వాల రైతు వేదికలో మంగళవారం "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ అధికారులు డి ఏ ఓ నరసింహారావు, డి



హెస్ ఎస్ ఓ సురేష్ మరియు కేశంపేట్ వ్యవసాయ అధికారి శిరీష సంబంధిత ఏ ఈ ఓ లు అధికారులు రైతులు పాల్గొని రైతు నేస్తం కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం రైతులు,పామాయిల్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. కంది విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. పామాయిల్ సాగులో మొక్కల ఎంపిక, నాటే విధానం, నీటి యాజమాన్యం, ఎరువుల వాడకం, తెగుళ్ళ నియంత్రణ, అంశాలపై దృష్టి పెట్టాలి అని తెలిపారు. వేముల్ నర్వ గ్రామంలో పామాఅయిల్ పంటలను (తోటలను) సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిన సునీత

### మూసాపేట్ సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ సునీత ఆస్తి మ్యూటేషన్ కు లంచం డిమాండ్ 30, 000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



నేటి ప్రభాత సూర్య ( క్రైమ్ బ్యూరో)లంచం తీసుకుంటుండగా జిహెచ్ఎంసి మూసాపేట్, సీనియర్ అసిస్టెంట్‌ను ఎసిబి అధికారులు మంగళవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం జిహెచ్ఎంసి, మూసాపేట్ సర్కిల్ 23లో, ఎం.సునీత సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తోంది. వ్యక్తి తన ఆస్తి మ్యుటేషన్ నిమిత్తం మూసాపేట సర్కిల్ ఆస్తి పన్ను విభాగంలో సీనియర్ అసిస్టెంట్ సునీతను సంప్రదించాడు. ఆమె ఆస్తి మ్యుటేషన్ పత్రాలు ఇచ్చేందుకు బాధితుడి నుండి 80 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసిది. దీంతో అతడు అంతమొత్తం ఇచ్చుకోలేనని ఆమెను బ్రతిమిలాడటంతో 30 వేల రూపాయలకు తగ్గేది లేదంటి తెగేసి చెప్పింది. ఆమె వేధింపులు తట్టుకోలేక బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించాడు. మంగళవారం మధ్యాహ్నం సునీతకు బాధితుడు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెండ్‌గా పట్టుకున్నారు. అధికారిణి నుండి 30 వేల రూపాయలు, బాధితుడి ఫైల్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించింది.

## గురువుకు ఆత్మీయ సన్మానం



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య జులై 1:గురువుకూల్ ఆత్మీయ సన్మానం అంటే, విద్యార్థులు తమకు చదువు నేర్పిన గురువును అభిమానంతో, ఆప్యాయతతో సన్మానించడం. తమ గురువుని గౌరవించి, వారు చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం. ఇది ఒక ప్రత్యేకమైన సందర్భం, విద్యార్థులు తమ గురువుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, వారిని అభినందించే అవకాశం. ఇదే తరుణంలో చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు ఏపూరి మల్లేశం శిష్యుడు ఎండి తాజుద్దీన్ ఒకేషనల్ విద్యనభ్యసించి ఉత్తీర్ణుడై సర్టిఫికెట్ ద్వారా నూతన ఉద్యోగం సంపాదించి గురుదక్షిణలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపల్లి పాఠశాలకు వచ్చేసి గురువు ఏపూరి మల్లేశంను శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదం పొంది మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆర్.లక్ష్మీ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూలై 1) ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలే వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్తమ వైద్య సేవలు, సదుపాయాలు కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి వనస్థలిపురం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అన్ని వార్డులకు స్వయంగా వెళ్లి అందుతున్న వైద్యసేవలు, సౌకర్యాలతోపాటు ఆసుపత్రికి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యసేవలు, సదుపాయాలకు సంబంధించి అవసరమైనన్ని నిధులు మంజూరు చేయిస్తానని, పని చేయాల్సిన బాధ్యత మీదని, నిధులు కేటాయించే బాధ్యత నాదని, సేవలు అందించడంలో రాజీ పడొద్దని వైద్యాధికారులకు తెలిపారు. ఆసుపత్రిలో ఏదైనా వసతులు కావాలన్నా, మరమ్మతులు ఉన్నా తాత్కాలికంగా వెంటనే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల అయినందున అందుకు తగ్గట్టుగానే అన్ని విభాగాల్లో సౌకర్యాలు ఉండాలన్నారు. వైద్యాధికారులు ఎక్కువ సమయాన్ని ఆసుపత్రికి కేటాయించాలని, ముఖ్యంగా ఆక్సిజన్ సరఫరా, ఆరోగ్యశ్రీ, ఓపీ సేవల్లో అంతరాయం. కలుగకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్యం, మంచినీటి వసతి వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి పై అంతస్తు భవనం పైకప్పు లీకవుతోందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారిని ఆదేశించారు.ఆనంతరం వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. సిటీ స్కాన్ తో పాటు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించాలని పలువురు అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ వీలైనంత త్వరగా సిటీ స్కాన్ ను ఏర్పాటు చేయాలని,దీంతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మళ్లీ నెల తరువాత ఆసుపత్రికి



వస్తానని, సూచించిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు.కలెక్టర్ వెంట మహేశ్వరం మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ నాగేందర్, అడిషనల్ డీఎంఏ డా.వాణి, ప్రిన్సిపాల్ డా.త్రివేణి, వైస్ ప్రిన్సిపాల్ డా. తఖియుద్దీన్, ఆర్ఎంఓలు జయమాల, రాజ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్, ఈఈ అజీజ్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ యాదయ్య, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## భూభారతి దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జులై 1)భూభారతి దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నుండి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, నజరి నక్షా తయారి, బిఎల్‌ఓలకు శిక్షణ నిర్వాహణ పై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓటర్ల కంటే ఎక్కువగా ఉంటే అదనపు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కొత్త పోలింగ్ స్టేషన్లలకు బీఎల్‌ఓలను నియమించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని శిక్షణా కార్యక్రమాలను ఈ నెల 3వ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించాలని, అందుకు మాస్టర్ ట్రైనర్లను నియమించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో పాటు జిల్లాలోని జీహెచ్ఎంసీ పరిధిలో నజరీనక్షాకు సంబంధించి ఆయా పోలింగ్ స్టేషన్ల సరిహద్దుల్లోకి వచ్చే అన్ని కుటుంబాలు, ప్రతి ఇంట్లోని ఓటర్ల సంఖ్య సమగ్ర సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఉన్న ఇంటి నెంబరు ఓటరు లిస్టులో ఉన్న ఇంటి నెంబరు సరి చూసుకోవాలి అని అన్నారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో వచ్చిన 22,096 దరఖాస్తులలో 21, 718 ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల నమోదులో సాంకేతిక లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈ నెల 10వ తేదీ వరకు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్ ను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్ఓ సంగీత, కలెక్టరేట్ సూపరిటెండెంట్లు, ఆర్డీఓలు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### సీఐటీయూ సంఘం మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 1):ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ సంఘం కేశంపేట్ మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు కేశంపేట్ మండలంలో ఆశ వర్కర్ల సమావేశంలో సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మండల వైద్య అధికారికి ఆశ వర్కర్లకు కలిసి సమ్మె నోటీసు అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. 34 జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈనెల 9న జరిగే సమ్మెను జయప్రదం చేసి కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి, 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెట్టి చాకిరి కోసం కార్మికులకు విరుద్ధంగా జీవోలు తీసుకువచ్చారని మండిపడ్డారు. నాలుగు లేబర్ చట్టాలతో కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. కార్మికులకు సంఘం ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం లేకుండా చేశారని విమర్శించారు. ఉద్యోగ భద్రత, నెలకు రూ.26 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత కార్యదర్శి వసంత నాయకులు కే శ్రీలత రాజేశ్వరి సప్న అనురాధ సంతోష రాణి, నిర్మల అలివేలు బాలమణికె మంజుల సుమతి మంజుల సరస్వతి గీత అనిత సునీత బామ్ని పద్మ భాగ్యమ్మ కరుణ సంగీత శోభ,టి.మల్లమ్మ పాల్గొన్నారు.

## వరుస చోరీలు నిందితులను గుర్తించే పనిలో పోలీసులు



ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూలై 1) ఇబ్రహీంపట్నం మండలంలో గతరెండు రోజులుగా వరుస చోరీలకు పాల్పడుతున్న గుర్తు తెలియని దుండగులు. ఆదివారందండుమె_లారంఅయ్యప్పస్వామిసన్నిదానంలోని రూ. 2 లక్షల విలువైన పంచలోహవిగ్రహాలను అపహారించుకుపోయిన దుండగలు. ఈఘటన జరిగి ఒక రోజు గడవకముందే సోమవారంపట్టపగలే పోల్కంపల్లి లోని గంగాదేవి-పెద్దమ్మఆలయం, రామాలయం ఆలయాలలో రూ. 4 లక్షలవిలువైన పంచలోహ విగ్రహాలు, నగలను చోరీచేశారు. దేవాలయాలలో చోరీలు జరగడంతో గ్రామాలలోని ప్రజలుభయభ్రాంతులకు గురవుతున్నారు. ఈఇటీవల మంచాలమండలం తాళ్లపల్లిగూడ లో మల్లన్న ఆలయం లోకి చొరబడిన గుర్తు తెలియని దొంగలు దాదాపు రూ. 2 లక్షల విలువైన పంచలోహ విగ్రహాలుఅపహరించినట్లు ప్రజలకు విధితమే.పోలీసులు నిందితులను గుర్తించడానికిసీసీటీవీ ఫుటేజ్, క్లూస్ టీం ఆధారంగా ఐదు బృందాలుగా ఏర్పడి దర్యాప్తుప్రారంభించామని ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం భవన నిర్మాణానికి శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జులై ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు బ్యాంకు కాలనీ వద్ద విశ్రాంత ఉద్యోగుల కోసం నిర్మించబోయే భవన నిర్మాణానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు.జనవరి 28న జరిగిన టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథిగా హాజరైన మల్‌రెడ్డి రాంరెడ్డి. ఉద్యోగుల సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు 6 నెలల్లోనే స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో విశ్రాంత ఉద్యోగుల కోసం కార్యాలయం ఏర్పాటు చేయిస్తున్నందుకు విశ్రాంత ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు, పలువురు మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా -డాక్టర్ శ్రీధర్ రెడ్డిని సన్మానించిన..రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి,శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జులై 14 తారీకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి లో ఘనంగా రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చందానగర్ స్మిత దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి సేవా సత్పరతను గుర్తించి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మాజీ ఫ్లోర్ లీడర్ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని, ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజల కోసం కృషి మరింత కొనసాగించాల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామస్వామి యాదవ్ తో పాటు డాక్టర్ రవి అండ్రస్, డాక్టర్ రాజేష్ రెడ్డి, కెప్టెన్ రవీంద్ర కుమార్, యూనివర్శిట్ వైస్ చాన్సలర్ బిజే రాధ, శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రాతయాత్ర లో పాల్గొన్న..కృష్ణ మూర్తి చారి

శేరిలింగంపల్లి, ఎంఐజి శ్రీ సీతారాముల వారి దేవాలయంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి, ప్రభాకర్ చారి, నారాయణ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..ఆ జగన్నాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. తెల్లాపూర్ లో ఇస్కాన్, తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి తో పాటు హృషికేష్, దామోదరం, భక్తులు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువును పరిశీలించిన -కుక్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..బండి రమేష్

శేరిలింగంపల్లి, : పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. కూకట్ పల్లి లో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీ కరణపనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్ ట్రాక్ జాగింగ్ ట్రాక్ గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు నాళాలు ఎఫ్టిఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైంది అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్టిఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు ధ్రువీకరించారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లోనియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సిసెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి -కార్పొరేటర్ రాగం..నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్ణ, మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో సీహెచ్.భార్గవికి పీహెచ్డీ

పఠాన్ చేరు పార్కిన్సన్స్ డ్రగ్ డెలివరీలో సంచలనాత్మక పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని చెక్కిళ్ల భార్గవిని డాక్టరేట్ వరించింది. నాసిక లోపల పంపిణీ కోసం సూక్ష్మవాహకాల మోతాదు సూత్రీకరణ, మూల్యాంకనంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రఘువీర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సలో కీలకమైన సవాలును డాక్టర్ భార్గవి పరిశోధన పరిష్కరిస్తుందని తెలిపారు. రక్త-మెదడు అవరోధం (బీబీబీ) అంతటా ప్రభావవంతమైన ఔషధ పంపిణీ, డోపమైన్ అగోనిస్ట్ అయిన పిరిబెడిల్ యొక్క ఇంట్రానాసల్ డెలివరీ కోసం నానోస్ట్రక్చర్డ్ లిపిడ్ క్యారియర్లను (ఎన్ఎల్సీ) అభివృద్ధి చేయడం ద్వారా ఆమె అధ్యయనం మెరుగైన ఔషధ ద్రావణీయత, పారగమ్యత, చికిత్సా సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. అధునాతన క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) పద్ధతులను ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన నూతన నానోసస్పెన్షన్, అండ్ సాలిడ్ లిపిడ్ నానో పార్టికల్స్ మెరుగైన మ్యూకోఅథెషన్, స్థిరత్వాన్ని చూపించడంతో పాటు సాంప్రదాయ పద్ధతులకు ఆశాజనకమైన నాన్-ఇన్వాసివ్ ప్రత్యామ్నాయాన్ని అందించినట్టు తెలిపారు.అధిక ఎన్ క్యాప్సులేషన్ సామర్థ్యం, నియంత్రిత విడుదల ద్వారా వర్గీకరించిన ఆమె సూత్రీకరణలు స్థిరమైన రక్తసాంద్రత, తగ్గిన దైహిక దుష్ప్రభావాలతో ఇన్ విట్రో, ఎక్స్ వివో ఫలితాలను కూడా సాధించాయన్నారు. ఇది క్లినికల్ అప్లికేషన్ కు ఉపకరిస్తుందని తెలియజేశారు. డాక్టర్ భార్గవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి డాక్టర్ భార్గవి అంకితభావం, శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రతిబింబించడ మే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఆరోగ్య సంరక్షణలో పరివర్తన పరిశోధన, ఆవిష్కరణలకు గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

## భవిష్యత్తులో అగ్రస్థాన లక్ష్యంగా ముందుకు సాగాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల, :నీతి ఆయోగ్ ర్యాంకింగ్‌లో దేశవ్యాప్తంగా టాప్%-%5లో స్థానం స్థానం దక్కించుకున్న గట్టు బ్లాక్‌లో కృషి చేసిన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో అగ్రస్థాన లక్ష్యంగా పెట్టుకుని మరింత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ విడుదల చేసిన 2024%-%25 క్యూ4 డెల్టా ర్యాంకింగ్‌లో గట్టు బ్లాక్ దేశంలో 5వ స్థానం, జోన్%-%3లో 2వ స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ విజయానికి గుర్తింపుగా గట్టు బ్లాక్‌కు నీతి ఆయోగ్ నుంచి రూ.1 కోటి పురస్కారం దక్కిందని తెలిపారు. ఈ విజయం సాధించినందుకు గట్టు మండలంలోని అధికారులు, విభాగా ధిపతులు, ఫ్రంట్ లైన్ సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో 100శాతం కేపీఐ లక్ష్య సాధన కోసం ఇదే అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆరోగ్య శాఖ కు సహకరిస్తున్న ఎస్ బీఐ సంజీవని, భవిష్య భారత్, టీచ్ ఫర్ చేంజ్, ఎంవీ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి వంటి ఐదు కీలక రంగాలలో ఉన్న 39 పనితీరు సూచికలను సమర్థంగా నిర్వహిస్తూ, భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం గట్టు బ్లాక్ కంపోజిట్ స్కోర్ 69.43గా ఉండగా,దీన్ని మరింత మెరుగుపరచి 100 శాతం లక్ష్య సాధనవైపు ముందుకు సాగేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డిపిఒ నాగేంద్రం, జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా సంక్షేమ అధికారి సునంద, ఎంపిడిఒ చెన్నయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్య రాణి, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వేంకట్ రెడ్డి అంతిమయాత్ర లో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి

మిడ్జిల్ మిడ్జిల్ మండలం గ్రామ మాజీ సర్పంచ్ రాధికా భర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వేంకట్ రెడ్డి సోమవారం ఉదయం ఆకస్మికంగా మరణించారు, విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మంగళ వారం మిడ్జిల్ మండలానికి చేరుకుని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వేంకట్ రెడ్డి అంతిమయాత్ర లో చివరి వరకు పాల్గొన్నారు,

## బీజేపీని రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మారుసా



**అమరావతి,:** బీజేపీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా చేసేలా పని చేస్తాను అని ఏపీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను చేపట్టిన పీవీఎన్ మాధవ్ అన్నారు. ఒక చేతిలో బీజేపీ జెండా, మరో చేతిలో కూటమి అజెండాతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఈరోజు స్వీకరించారు. ఈ పదవికి ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలను రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాధవ్‌కు అప్పగించారు. బీజేపీ ఏపీ అధ్యక్ష పదవి బాధ్యతలను స్వీకరించిన అనంతరం పీవీఎన్ మాధవ్ మాట్లాడారు. 'నేను రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తున్నాను. పార్టీ, తను వేరు కాకుండా మా నాన్నగారు పని చేశారు. అత్యంత సాధారణంగా పని చేస్తున్న ప్రతీ కార్యకర్త పర్యటన ద్వారా కార్యక్రమాలు చేస్తారు. పదవి ఒక బాధ్యత అని సంఘంలో నేర్పించారు. బీజేపీని రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా చేసేలా పని చేస్తాను. ఆర్ఎస్ఎస్ ప్రారంభం అయ్యి 100 సంవత్సరాలు పూర్తయిన సంవత్సరం 2025. ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సంవత్సరం 2025. 2025లో అధ్యక్షుడిగా నేను బాధ్యతలు తీసుకోవడం నాకు ఆనందదాయకం. బాషా మధ్యమాన్ని రద్దు చేసి గత ప్రభుత్వం కళంకాన్ని తెచ్చింది. తెలుగును శాసన భాషగా తయారు చేసేలా పని చేస్తాం. ఒక చేతిలో బీజేపీ జెండా, మరో చేతిలో కూటమి అజెండాతో ముందుకు వెళ్ళాలి. యోగాంధ్రను ముందుకు తీసుకువెళ్ళాలి' అని మాధవ్ అన్నారు.

## టీబీజేపీ అధ్యక్షుడిగా రామచందర్‌రావు.. అధికారికంగా ప్రకటన



**హైదరాబాద్, :** తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది, ఏబీవీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ఎంపికయ్యారు. బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఆయన పేరును అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మన్నెగూడలో జరిగిన సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వేదిక వద్ద ర్యాలీగా వచ్చిన నూతన అధ్యక్షుడికి ఘన స్వాగతం లభించింది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రామచందర్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ విజయాలను మరింత పటిష్టం చేస్తారన్న ఆశాభావం వ్యక్తమయ్యింది. ఇక ఆంధ్రప్రదేశ్ బీజేపీలోనూ మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం ఎంపిక చేసింది. మాధవ్ గతంలో శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా సేవలందించగా, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలలోనూ ఆయనకు విశేష అనుభవం ఉంది. ఈ నిర్ణయాలతో రెండు రాష్ట్రాల్లో పార్టీకి కొత్త జోష్ వచ్చే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## అలా చేస్తేనే మంచి లీడర్‌గా ఎదుగుతారు..
## యువతకు వైఎస్ జగన్ దిశానిర్దేశం!



**అమరావతి,:** రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఏనాడూ రాజీ పడలేదు అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా.. వైసీపీలో విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశామన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యం అని, సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలని జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో యువజన విభాగం ప్రతినిధులతో జగన్ సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, యూత్ వింగ్ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. యువతకు తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై జగన్ దిశానిర్దేశం చేశారు. 'ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది. ఎన్నికష్టాలు వచ్చినా విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. వాళ్లందరి చేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రజలకు అందుబాటులో ఉండడం అన్నది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది.పెరగాలంటే మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్న వారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి. మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెశిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకు రావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి' అని మాజీ సీఎం జగన్ యువతకు చెప్పారు.

## వాతావరణంలో మార్పులు..
## గన్నవరంలో చంద్రబాబు హెలికాప్టర్ ల్యాండ్



**అమరావతి,:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఆగిపోయింది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు ఈ రోజు ఉదయం బయలు దేరారు. కానీ వాతావరణం అనుకూలించక గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ల్యాండ్ అయింది సీఎం హెలికాప్టర్. ప్రత్యేక విమానంలో రాజమండ్రికి వెళ్లి అక్కడ నుంచి షెడ్యూల్ కార్యక్రమంలో పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించేందుకు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ఈ రోజు పర్యటించనున్నారు సీఎం చంద్రబాబు. ఏపీలో పింఛన్లను ఇంటికే వెళ్లి ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటింటికే వెళ్లి పింఛన్లు ఇచ్చే కార్యక్రమంలో చంద్రబాబు, ఇతర మంత్రులు కూడా పాల్గొంటున్నారు. చంద్రబాబు వెళ్లిన ప్రతి ఇంటికి ఏదో ఒక హామీలు కూడా ఇస్తున్నారు. మరి ఈ సారి ఎవరి ఇంటికి వెళ్తారు, ఎలాంటి హామీలు ఇస్తారనేది తెలియాల్సి ఉంది.

## వచ్చేస్తోంది మన బాహుబలి

### అగ్ని-5 క్షిపణిని బంకర్ బస్టర్ బాంబుగా మార్చబోతున్న డీఆర్‌డీవో
### 7,500 కేజీల బాంబును మోసుకెళ్లేలా తయారీ
### మ్యాక్20 స్పీడ్‌తో దూసుకెళ్లేలా డిజైన్
### అభివృద్ధి దశలో రెండు వేరియంట్లు

న్యూఢిల్లీ: ఇరాన్‌లోని ఫోర్డో భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారాలపై అమెరికా వేల కేజీల బరువైన బంకర్ బస్టర్ బాంబులను పడేసి విధ్వంసం సృష్టించిన నేపథ్యంలో తమ అమ్ముల పొదిలోనూ అలాంటి బాహుబలి బాంబులు ఆత్యావశ్యకమని భారత సైన్యం భావించింది. అనుకున్నదే తడవుగా ఆ దిశగా రంగం సిద్ధంచేసిందని వార్తలొచ్చాయి. ఈ వార్తలను నిజం చేస్తూ భారత రక్షణ, పరిశోధనాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) ఒక కొత్త విషయాన్ని ప్రకటించింది. అత్యంత శక్తివంతమైన అగ్ని-5 ఖండాంతర క్షిపణికి బంకర్ బస్టర్ బాంబును మోసే సామర్థ్యాన్ని ఆపాదిస్తూ మిస్సైల్‌ను మరింత ఆధునీకరిస్తున్నట్లు డీఆర్‌డీఓ ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ వేళ పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని భూగర్భ అణుకేంద్రంపై భారత వాయుసేన బాంబులు పడేసిందన్న వార్తల నడుమ అధునాతన బంకర్ బస్టర్ బాంబు తయారీకి ఏర్పాట్లు జరుగుతుండటం విశేషం.

### ఏకంగా 100 మీటర్లు నేలలోకి చొచ్చుకుపోయేలా..

అగ్ని-5 ఇంటర్‌కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్‌కు అత్యంత బరువైన వార్‌హెడ్‌ను మోసుకెళ్లేలా మార్పులు చేయబోతున్నట్లు డీఆర్‌డీవో తెలిపింది. తొలుత రెండు వేరియంట్లలో ఈ కొత్త మిస్సైల్‌ను తయారుచేస్తారు. ఆకాశం నుంచి లక్ష్యంమీదకు జారవిడిచాక అది నేలలో ఏకంగా 100 మీటర్ల లోతు వరకు చొచ్చుకుపోయేలా డిజైన్ చేస్తున్నారు. అవసరమైతే శత్రు భూగర్భ అణుకేంద్రాలను భూస్థాపితం చేయాల్సిందేనని ఇరాన్-అమెరికా ఉదంతం నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని భారత్ తలపోస్తోంది. అందులో భాగంగానే బంకర్ బస్టర్ బాంబులతో సంప్రదాయక క్షిపణులను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నట్లు సంస్థ వివరించింది. సాధారణంగా అగ్ని-5 క్షిపణి గరిష్ఠంగా 5,000 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని చేధిస్తుంది. దూరం కంటే కూడా అత్యంత బరువును మోయగలిగేలా కొత్తవేరియంట్‌లను సిద్ధంచేస్తున్నారు. తొలి దశలో గరిష్ఠంగా 7,500 కేజీల బరువైన బంకర్ బస్టర్ బాంబును దీనిని అమర్చుతారు. పేలిపోవడానికి ముందు నేలలోకి గరిష్ఠ లోతులోకి చొచ్చుకుని పోయేలా కొత్తతరహా మెకానిజంతో దీనిని సిద్ధంచేస్తున్నారు.



### తక్కువ ఖర్చులో పని పూర్తయ్యేలా..

అమెరికా ప్రయోగించిన భారీ బాంబులను క్షిపణు లు మోసుకెళ్లలేవు. వాటిని మోసేందుకు, లక్ష్యంపై జారవిడిచేందుకు ప్రత్యేకంగా స్టెల్త్ రకంగా నార్త్‌రోప్ బీ-2 స్పిరిట్ బాంబర్‌లను అమెరికా సమకూర్చుకుంది. ఒక్కో స్పిరిట్ బాంబర్ విమానం ఖరీదు వేల కోట్ల రూపాయలు. ఇదంతా భారీ ఖర్చుతో కూడిన వ్యవహారం. దీనిని ప్రత్యామ్నాయంగా క్షిపణికి అమర్చి దాని ద్వారా బంకర్ బస్టర్ బాంబును రణక్షేత్రంలో పడేయాలని భారత్ భావిస్తోంది. అందులోభాగంగా ఇప్పటికే తన అమ్ములపొదిలో ఉన్న అగ్ని-5ను ఈ కార్యం కోసం డీఆర్‌డీఓ ఎంచుకుంది.

### ఒకటి భూతలంపై.. మరోటి భూగర్భంలో..

రెండు వేరియంట్లలో ఒకటి భూతలం మీది లక్ష్యాలను చేధిస్తుంది. ఇది నేలలోకి చొచ్చుకుపోదు. కేవలం భవన నిర్మాణాల వంటి కట్టడాలనే నామరూపాల్లేకుండా పేల్చేస్తుంది. మరో రకం నేలలోకి చొచ్చుకెళ్లాన తర్వాతే పేలుతుంది. రెండు వేరియంట్లు గరిష్ఠంగా 8,000 కేజీల బాంబును మోసుకెళ్లేలా సిద్ధంచేయాలని భావిస్తున్నారు. ఈ బాంబు అందుబాటులోకి వస్తే ఇంతటి వేలకేజీల బరువైన బంకర్‌బస్టర్ బాంబులున్న దేశాల సరసన భారత్ నిలుస్తుంది. శత్రువుల కమాండ్-కంట్రోల్ సెంటర్లు, క్షిపణి నిల్వ కేంద్రాలు, సైనిక స్థావరాలపై ఈ బాంబులను ప్రయోగించనున్నారు. ఎప్పటికప్పుడు శత్రుత్వాన్ని పెంచుకుంటూ పక్కలో బల్లెంలా తయారైన పాకిస్తాన్, చైనాలను నిలువరించాలన్నా, వాటి సైనిక సామర్థ్యాన్ని దెబ్బకొ ట్టాలన్నా భారత్‌కు ఇలాంటి భారీ బాంబుల అవసరం ఎంతైనా ఉందని డీఆర్‌డీఓ పేర్కొంది.

### హైపర్‌సోనిక్ వేగంతో దూసుకెళ్లేలా...

ఎంత వేగంగా కిందకు పడితే అంతటి పెను వినాశనం సాధ్యమవుతుంది. అందుకే అత్యధిక హైపర్‌సోనిక్ వేగంతో దూసుకెళ్లేలా ఈ రెండు వేరియంట్లను తయారుచేస్తున్నారు. భూతల లక్ష్యాలను చేధించే వేరియంట్ మ్యాక్8 వేగంతో, భూగర్భ లక్ష్యాలను ఛిద్రంచేసే వేరియంట్ మ్యాక్20 వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేస్తున్నారు.

### బంకర్ బస్టర్

ఉపయోగాలేంటి?సైనిక బంకర్లు, క్షిపణి స్థావరాలు, భూగర్భ ఆయుధాగారాలు, భూగర్భ యురేనియం శుద్ధి కార్మాగారాలను భూస్థాపితం చేయాలంటే బంకర్ బస్టర్ బాంబుతోనే సాధ్యం. జీపీఎస్ ట్రాకింగ్, అతి వేగం, భారీ బరువు దీని ప్రత్యేకతలు. నేలపై పడగానే పేలకుండా నిర్దేశిత లక్ష్యం చేరుకునేదాకా నేలకు రంధ్రంచేసుకుంటూ లోపలికి వెళ్తుంది. ఈ క్రమంలో బాంబు పాడైపోకుండా బయటివైపు పటిష్టమైన ఉక్కు కవచం దీనిని రక్షణంగా ఉంటుంది. యుద్ధక్షేత్రంలో పోరాడే సైనికులు, యుద్ధట్యాంక్‌లు, డ్రోన్లకు దిశానిర్దేశం చేసే సైన్యాధికారులు భూగర్భంలో ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సురక్షితంగా ఉంటారు. ఈ కంట్రోల్ సెంటర్‌ను నాశనంచేస్తే రణక్షేత్రంలోని బలగాలకు సరైన దిశానిర్దేశం కరువవుతుంది. దీంతో ఆ శత్రుబలగాలను నిలువరించడం భారత బలగాలకు తేలిక అవుతుంది. శత్రువులు ప్రయోగించే కొన్ని రకాల బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులు పాక్షిక భూగర్భ లాంఛర్ నుంచే దూసుకొస్తాయి. వీటిని భూస్థాపితం చేయాల న్నా బంకర్‌బస్టర్‌లు అవసరమే.

## ఆర్థిక వ్యవస్థకు జిఎస్‌టి వెన్నుదన్ను




వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) భారత దేశపు పన్ను సంస్కరణల చరిత్రలో ఒక విప్లవాత్మక మలుపు. ప్రతి సంవత్సరం జులై మొదటి తేదీని వస్తు సేవల పన్ను దినోత్సవంగా దేశంలో పాటిస్తున్నారు. ఇది కేవలం ఒక పన్ను విధానం ఆవిర్భావ దినోత్సవం మాత్రమే కాదు, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఓ సుస్థిర మార్గాన్ని ఏర్పరిచిన ఘట్టం. దేశవ్యాప్తంగా పన్నుల పరంగా అనేక మోడళ్ల మధ్య జరుగుతున్న గందరగోళానికి ముగింపు పలికిన మలుపు. వస్తు సేవల పన్ను అమలుకు దారితీసిన అవసరాలు ఎన్నో. కొంతకాలం క్రితమే మన దేశంలో విక్రయపు పన్ను, ఎక్సైజ్ సుంకం, సేవలపై పన్ను, రాష్ట్రాల మధ్య వ్యాపార లావాదేవీలపై వేర్వేరు పన్నులు, ప్రవేశపు పన్ను వంటి అనేక రకాల పన్నులు అమలులో ఉండేవి. రాష్ట్రానికి ఒక విధానం, మరో రాష్ట్రానికి మరో విధానంతో వ్యాపార రంగం సంక్లిష్టతలతో కొట్టుమిట్టాడేది. దీని ప్రభావంగా దేశ వ్యాప్తంగా సమగ్ర వ్యాపార వాతావరణం ఏర్పడలేకపోయింది. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా ఒకే విధమైన పన్ను విధానాన్ని రూపొందించారు. దీని ఫలితంగా దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులోకి వచ్చింది. దీనివల్ల పన్నుల వ్యవస్థ సరళతరం అయింది. వ్యాపారులు పన్నుల వివరాలు సమర్పించడంలో నూతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించటం ప్రారంభించారు. ఈ పన్ను విధానం మూడు భాగాలుగా విభజించబడింది. తయారీదారునుండి తుది వినియోగదారుని వరకు ప్రతి దశలో విధించబడే పన్నును తక్షణమే ముందుగానే చెల్లించిన పన్నుతో సమన్వయం చేసుకునే అవకాశం కల్పించబడింది. దాని వల్ల ఒకే వస్తువుపై పన్ను మీద పన్ను విధించే పరిస్థితి లేకుండాపోయింది. ఈ విధానంలో కేంద్రానికి ఒక భాగం, రాష్ట్రానికి మరో భాగం లభించేలా పన్ను వసూలు జరుగుతుంది. అంతర్రాష్ట్ర వ్యాపార లావాదేవీలపై ప్రత్యేకంగా మరో విధానంలో వసూలు జరుగుతుంది. దీనివల్ల రాష్ట్రాల మధ్య వస్తువుల రవాణా సులభతరమైంది. వాణిజ్యానికి ఆటంకాలు తొలగిపోయాయి. ప్రస్తుతం ఈ పన్ను విధానం నాలుగు ప్రధాన శ్రేణులుగా విభజించ బడింది. అవసరమైన నిత్యావసర వస్తువులకు తక్కువ శాతం, విలాస వస్తువులకు ఎక్కువ శాతం విధించబడుతున్నాయి. దీనివల్ల సామాన్యులపై భారం తగ్గించబడి, విలాస వస్తువుల వినియోగంపై నియంత్రణ సాధించబడుతోంది. ఈ పన్ను విధానం ప్రారంభం తరువాత ప్రభుత్వ ఆదాయ వనరులు గణనీయంగా పెరిగాయి. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో పన్ను ద్వారా వచ్చిన ఆదాయం 22.08 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఉండటం గమనించదగినది. ఇది పాలనా సామర్థ్యాన్ని సూచించడమే కాదు, పన్ను చెల్లింపులో పారదర్శకతను, ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. అయితే, దీనిలో కొన్ని సవాళ్లు ఇప్పటికీ ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపారులు ఈ పద్ధతిలో పూర్తిగా స్థిరపడలేకపోతున్నారు. పన్ను వేదికపై సాంకేతిక సమస్యలు, ఖాతాల సర్దుబాటు లోపాలు, ఎంటరైన పన్ను మొత్తాన్ని తిరిగి వాడుకునే అవకాశాలపై చిక్కులు, తరచూ మారే నిబంధనలు వీటన్నీ వ్యవస్థపై కొంత అస్పష్టత కలిగిస్తున్నాయి. వస్తు సేవల పన్ను దినోత్సవం అనేది ఈ విధానంపై ప్రజలలో అవగాహన పెంపు, ప్రయోజనాలపై చర్చలు, విధాన బలాలపై మద్దతు, లోపాలపై పరిష్కారాలకు మార్గదర్శనం చేసే సందర్భంగా పరిగణించాలి.కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలు, పరిశ్రమల సంఘాలు, వాణిజ్య మండలాలు ఈ దినాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహించడం ప్రాశస్త్యం. ఈ విధానం ద్వారా దేశీయ పెట్టుబడులే కాకుండా, విదేశీ పెట్టుబడులకు కూడా అనుకూల వాతావరణం ఏర్పడింది. వ్యాపారానికి అనువైన విధానంగా దీన్ని అంతర్జాతీయంగా గుర్తిస్తున్నారు. మొత్తంగా ఇది కేవలం పన్ను విధానం కాదని, దేశఆర్థిక సమీకరణకు ఒక నూతన దిశనిచ్చిన మార్గదర్శకంగా నిలుస్తున్నది. పన్ను చెల్లింపు దారులు, వ్యాపారులు, పాలకులు, ప్రజలందరూ ఈ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చుకోవాలన్న సంకల్పంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

## అక్షరాలకు 'దాసు'డు.. ఈ పాత్రికేయ ధీరుడు!




'పొలాలనన్నీ హలాల దున్ని ఇలాతలంలో హేమం పిండగ' అంటాడు శ్రీశ్రీ. ప్రఖ్యాత జర్నలిస్టు దాసు కృష్ణమూర్తి కూడా అలాంటి సేద్యమే చేస్తున్నారు. కాకపోతే, ఆయన చేస్తున్న సేద్యం హలంతో కాదు, కలంతో! పండిస్తున్నది మాత్రం అచ్చంగా మేలిమి బంగారమే! ఏడు దశాబ్దాలుగా పాత్రికేయుడిగా అక్షర సేద్యం చేస్తున్న ఈ 'దాసు'డు నేడు వందో పుట్టినరోజు జరుపుకుంటున్నారు! ఆయనని చూస్తే, వృద్ధాప్యం శరీరానికే తప్ప మనసుకి కాదని అనిపిస్తుంది. ఆలోచనలు ఆగిపోయినవాడే అసలైన వృద్ధుడని నిక్కచ్చిగా చెప్పే ఈ కృష్ణమూర్తి, ఇంత లేటు వయసులోనూ ఘాటైన రచనా వ్యాసంగంలో మునిగి తేలుతున్నారంటే ఆశ్చర్యం వేస్తుంది. చెవులు అంతగా వినిపించవు. కళ్లు అంతగా కనిపించవు. కానీ, ఆయన మనసు, మెదడు నిత్యనూతన యవ్వనంతో, నిండైన నదీప్రవాహంలా ఆలోచనలతో కళకళలాడుతూ ఉంటాయి. గత పాతికేళ్లుగా అమెరికాలో ఉంటున్న ఈ పెద్దాయన మనసు మాత్రం ఇక్కడ మన చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. పేరుకు ఇంగ్లీషు జర్నలిస్టే అయినా, తన మస్తిష్కం తెలుగు భాషా సౌరభాలతో సదా గుబాళిస్తూ ఉంటుంది. ఇదంతా ఆ బడా జర్నలిస్టు దాసు కృష్ణమూర్తి గురించి విడమరచి చెప్పేందుకు చేస్తున్న ఓ చిరు యత్నమని ఈపాటికే మీకు అర్థమై ఉంటుంది! ఇప్పటి తరాలకు అంతగా తెలియకపోవచ్చుగానీ, ఆయన పేరు చెబితే ఒకప్పటి జర్నలిస్టులు 'అబ్బో, చాలా గొప్పవాడు' అంటూ తలలూపడం పరిపాటి. ఒక్క మాటలో చెప్పాలంటే దాసు కృష్ణమూర్తి బహుముఖ ప్రజ్ఞాశాలి. పాత్రికేయుడే కాదు, కథకుడు, అనువాదకుడు, సంకలన రచయిత, వ్యాఖ్యాత కూడా. బెజవాడలో పుట్టి పెరిగిన కృష్ణమూర్తి బొంబాయి యూనివర్శిటీలో ఎల్ఎల్‌బి చేశారు. ఎందుకనో న్యాయవాదిగా కొనసాగేందుకు ఇచ్చగించక, నేరుగా హైదరాబాద్ వచ్చేశారు. ఏం చేద్దామా అని ఆలోచిస్తుంటే, అప్పుడే (1954-55) ఉస్మానియా వర్శిటీ వారు జర్నలిజంలో డిప్లొమో కోర్సు మొదలుపెట్టడంతో, మరో ఆలోచన లేకుండా అందులో చేరిపోయారు. అలా, ఉస్మానియాలో జర్నలిజం తొలి బ్యాచ్ విద్యార్థిగా చేరి, టాపర్‌గా నిలిచారు. (జర్నలిజంపై మక్కువ ఆయనతోనే ఆగిపోలేదు. ఆయననుంచి స్ఫూర్తి పొందిన ఆయన సోదరుడు దాసు కేశవరావు కూడా చిరకాలం పాత్రికేయ వృత్తిలో కొనసాగారు. 'ది హిందూ' రెసిడెంట్ ఎడిటర్‌గా పదవీ విరమణ చేసిన కేశవరావు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పాత్రికేయ సహచరులకు చిరపరిచితులే) డిప్లొమో చేతబట్టుకుని బయటకొచ్చిన తరువాత కృష్ణమూర్తి వృత్తి జీవితం హైదరాబాద్- అహ్మదాబాద్-ఢిల్లీ నగరాల మధ్య కొనసాగింది. ఈ ప్రయాణంలో ఆయన ఇండియన్ ఎక్స్‌ప్రెస్, పేట్రియాట్, టైమ్స్ ఆఫ్ ఇండియా, డెక్కన్ క్రానికల్ వంటి పత్రికల్లో పనిచేశారు. అయితే, ఎక్కడ పనిచేసినా రిపోర్టింగ్‌ను కాదని డెస్క్ వర్క్‌నే ఎంచుకునేవారు. వార్తా రచనలోనే కాదు, వార్తా కథనాలకు శీర్షికలు పెట్టడంలోనూ, పేజీ లే- అవుట్ లోనూ ఆయనది అందె వేసిన చెయ్యి. జర్నలిస్టుగా రిటైరయ్యాక, ఆల్ ఇండియా రేడియో, ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎంసి), యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్, భారతీయ విద్యాభవన్ వంటి సంస్థలకు తన సేవలు అందించారు. భార్యా వియోగం అనంతరం పాతికేళ్ల క్రితం తన 75 ఏళ్ల వయసులో ఒక్కగానొక్క కూతురు (తామ్రపర్ణి దాసు.. ఆమె కూడా సుప్రసిద్ధ రచయిత్రి) వద్దకు వెళ్లిపోయిన కృష్ణమూర్తి, దేశం కాని దేశంలో ఉన్నా, అక్షర సేద్యాన్ని మాత్రం ఆపలేదు. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను, తెలుగు కథలను ఇంగ్లీషువారికి రుచి చూపించేందుకు స్వయంగాను, తన కూతురుతో కలిసి తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కుమార్తె తామ్రపర్ణితో కలిసి 'లిటరరీ వాయిసెస్ ఆఫ్ ఇండియా' అనే ఆన్‌లైన్ పత్రికను కొంత కాలంపాటు నడిపారు. తొంభై ఏళ్ల వయసులో 'సంతోషాబాద్ పాసెంజర్ 1947 అండ్ అదర్ స్టోరీస్' పేరిట ప్రచురించిన కథాసంపుటి కృష్ణమూర్తికి ఎంతో పేరు తెచ్చిపెట్టింది. ఆ ఊపులో అదే ఏడాది 'ది సీసైడ్ బ్రైడ్ అండ్ అదర్ స్టోరీస్' పుస్తకాన్ని తీసుకువచ్చారు. తన 93 ఏళ్ల వయసులో తామ్రపర్ణితో కలిసి రాసిన 'ది గ్రేటెస్ట్ తెలుగు స్టోరీస్ ఎవర్ టోల్డ్' శీర్షికన ప్రచురించిన పుస్తకంలో తెలుగు కథా రచయితలను ఇంగ్లీషువారికి పరిచయం చేసే ప్రయత్నం చేశారు. ఆనాటి చలం మొదలుకుని 2011 వరకూ పేరు ప్రఖ్యాతులున్న రచయితల కథలను అనువదించి, ఈ పుస్తకరూపంలో ఇంగ్లీషు పాఠకులకు అందించారు. తెలుగు కథల విశిష్టతను ఇంగ్లీషు పాఠకులకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో తాము ఈ బృహత్ కార్యానికి శ్రీకారం చుట్టామని తామ్రపర్ణి చెబుతారు.'సీసైడ్ బ్రైడ్ అండ్ అదర్ స్టోరీస్' పుస్తకంలో రాసిన వాటిలో 12 కథలు కృష్ణమూర్తి 85 ఏళ్ల వయసొచ్చాక రాసినవే. గ్లకోమా కారణంగా ఆయన కంటిచూపు మందగించింది. 20 అడుగుల దూరానికి మించి ఆయనకు చూపు ఆనదు. వృద్ధాప్యం కారణంగా వినికిడి శక్తి బాగా తగ్గిపోయింది. అయినా ఇవేమీ తన రచనా వ్యాసంగానికి ఆటంకాలు కాలేదు. అలా అనడం కంటే, శారీరక సమస్యలను తన ప్రవృత్తికి ఆటంకాలుగా ఆయన ఏనాడూ భావించలేదు. ఇప్పటికీ రోజూ మూడు గంటలసేపు రచ నా వ్యాసంగంలో మునిగి తేలే కృష్ణమూర్తి, తన నూరేళ్ల వయసులో ఆత్మకథ రాసేందుకు సంకల్పించడం మరో విశేషం. ఇదంతా ఎలా సాధ్యమవుతోందంటే ఆయన ఓ చిరునవ్వు నవ్వేస్తారు. 'వృద్ధాప్యం అనేది ప్రాణాంతకమైన రోగం కాదు. తీవ్రమైన నేరం అంతకంటే కాదు. ఇది ఒక మానసిక స్థితి.. అంతే. వృద్ధాప్యం.. సహజంగా జరిగే శారీరక ప్రక్రియ. నా దృష్టిలో నిజమైన వృద్ధులు ఎవరంటే.. ఆలోచించడం మానేసినవారే. ఆ మాటకొస్తే మరణం వృద్ధులనే కాదు, వయసులో ఉన్నవారినీ విడిచిపెట్టదు కదా. ఈ సత్యాన్ని తెలుసుకుంటే, వృద్ధాప్యాన్ని కూడా చక్కగా ఆస్వాదించవచ్చు' అని చెప్పే కృష్ణమూర్తి నేటి తరానికే కాదు, ఆనాటి తరానికి కూడా ఆదర్శప్రాయులే. బ్రేవో కృష్ణమూర్తి గారూ!

# ఉద్యోగుల నియామకాల కోసం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : తమ ఉద్యోగుల నియామకాల కోసం సుప్రీంకోర్టు రిజర్వేషన్లను ప్రతిపాదించింది. ఎస్‌సి, ఎస్‌టి తరగతులకు చెందిన సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు సుప్రీంకోర్టు మొదటిసారి అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ లైబ్రేరియన్స్, జూనియర్ కోర్టు అసిస్టెంట్స్ మరియు చాంబర్ అటెండెంట్స్ రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందనున్నారు. ఈ నిర్ణయాన్ని జూన్ 24న సుప్రీంకోర్టు ఉద్యోగులందరికీ జారీ చేసిన సర్క్యులర్‌లో తెలియజేశారు. రోస్టర్ లేదా రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు/ప్రాతినిధ్యాలు లేవనెత్తినట్లయితే, వారు వాటి గురించి రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)కి తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది. ప్రస్తుతం అమలులో ఉన్న సర్క్యులర్ /రోస్టర్ ప్రకారం, సుప్రీంకోర్టులో ఉద్యోగులు 15 శాతం రిజర్వేషన్లు, ఎస్‌టి ఉద్యోగులు పదోన్నతుల్లో 7.5శాతం రిజర్వేషన్ పొందనున్నారు.

# సోమవారం ఇజ్రాయిల్ బాంబు దాడికి 95 మంది పాలస్తీనియన్లు మృతి




గాజా : గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకానికి ఎంతోమంది అమాయకులు బలవుతున్నారు. ఇప్పటికే వేలాది మంది ఇజ్రాయిల్ దాడులకు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా సోమవారం గాజాలోని కేఫ్, పాఠశాల, ఆహార సరఫరా పంపిణీ కేంద్రంపై ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 95 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. గాజాలో అక్సా ఆసుపత్రిపై జరిపిన దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. నిన్న జరిగిన దాడులు వల్ల గాజా నగరానికి ఉత్తర భూభాగంలోనే ఎక్కువమంది చనిపోయారు. ఉత్తర గాజానగరంలోని సముద్రతీరంలో ఉన్న కేఫ్ అల్–బకా కెఫెటేరియాపై ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడులకు 39 మంది మృతి చెందారు. డజన్ల మంది గాయాలపాలయ్యారు. మృతుల్లో జర్నలిస్టు ఇస్మాయిల్ అబూ హతాబ్ కూడా ఉన్నారు. ఇక కేఫ్‌కి వచ్చిన మహిళలు, చిన్నారులు కూడా మృతి చెందారు. 'ఇజ్రాయిల్ మమ్మల్ని బతకనివ్వదు. కేఫ్‌లో చిన్నారుల పుట్టనరోజులు కూడా జరుగుతున్నాయి. అలాంటి సమయంలోనే ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడి చిన్నపిల్లల్ని కూడా హతమార్చింది' అని దాడి జరిగిన సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి యాహ్యా షరీఫ్ అన్నారు.

# 'విహారయాత్ర'కు బయలుదేరిన సూపర్ ప్రీమియం ప్రధాని



న్యూఢిల్లీ : "తరచుగా ప్రయాణించే సూపర్ ప్రీమియమ్ ప్రధాని " ఐదు దేశాల 'విహారయాత్ర'కు బయలుదేరారని కాంగ్రెస్ ప్రధాని మోడీని ఎద్దేవా చేసింది. మణిపూర్ ఉద్రిక్తతలు, భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వాదనలు సహా నాలుగు అంశాలపై సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ తప్పించుకుంటున్నారని మండిపడింది. ప్రధాని మోడీ నిర్ణయం వల్లే ఆపరేషన్ సిందూర్‌లో మొదటి రెండు రోజుల్లో భారత్ తిరోగమనం ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన ఆరోపణల నుండి ప్రధాని పారిపోతున్నారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ఆరోపించారు. 'కష్టసమయంలోనూ కొందరు వ్యక్తులు ధైర్యంగా ముందుకు సాగుతారు. కానీ తప్పించుకునేందుకు "తరచుగా విదేశాలకు ప్రయాణించే" మన ప్రధాని 8 రోజుల విహార యాత్రకు బయలుదేరారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశాన్ని ఆందోళనకు గురిచేస్తున్న నాలుగు సమస్యల నుండి ఆయన పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పట్టాలు తప్పినప్పటి నుండి, అక్కడి ప్రజలు సాధారణ జీవన పరిస్థితుల నుండి దూరమైనా ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రధాని మోడీ నిర్ణయాల కారణంగా భారత్ కొంత మేర నష్టాన్ని ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన వార్తలపై సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకు ప్రధానిమోడీ పారిపోతున్నారని జైరాం రమేష్ మండిపడ్డారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమ్మిట్ పాల్గొనడంతో పాటు ఎనిమిదిరోజుల పర్యటనలో ప్రధాని మోడీ గనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, నమీబియాలను సందర్శించనున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ(ఎంఇఎ) వెల్లడించింది.

# ఏపీ హైకోర్టులో వైఎస్ జగన్‌కు ఊరట!




**అమరావతి,:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలికంగా ఊరట లభించింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్‌ను పోలీసులు విచారించకుండా.. న్యాయస్థానం స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలుకు ఏజీ 2 వారాల గడువు కోరగా.. విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. దాంతో పోలీసులకు, కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటనకు వైఎస్ జగన్ వెళ్తుండగా.. వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. జగన్ కాన్వాయ్ కారణంగానే సింగయ్య మృతి చెందాడని నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ జగన్‌తో పాటు పలువురు నేతలు క్వాష్ పిటిషన్లు వేశారు. వాటన్నింటిని హైకోర్టు విచారణ జరుపుతోంది. ఈరోజు కేసు విచారణపై తదుపరి చర్యలు నిలిపి వేస్తూ ఏపీ హైకోర్టు స్టే విధించింది. కేసు విచారణలో పురోగతి ఏం ఉందని న్యాయమూర్తి ఏజీని ప్రశ్నించింది.

# ప్రాజెక్టులతో పర్యావ'రణం'



విభిన్న సంస్కృతులు, కీలక పర్యావరణ వ్యవస్థలతో జీవవైవిధ్య హాట్ స్పాట్ ఈశాన్య భారతం. వనరుల దోపిడీకి నెలవుగా మారింది. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపదను ఉపయోగించుకునే యత్నాలు చేస్తున్నాయి. అసోంలోని గౌహతి సమీపంలో సోనాపూర్‌లో జరిగిన రెండో జియాలజీ, మైనింగ్ శాఖ మంత్రుల సమావేశంలో ఇదే అంశం ప్రధాన చర్చనీయాంశం అయింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్‌ఐ) 36 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని ఖనిజ సంపన్న భూమిని గుర్తించింది. దీనివల్ల దాదాపు 3 వేల విభిన్న గనులు ఉపయోగంలోకి వస్తాయి. అదే సమయంలో సిక్కింలోని తీస్తా, అరుణాచల్ ప్రదేశ్ లోని సియాంగ్ వంటి నదులపై భారీ ఎత్తున డామ్‌లు, జలవిద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేందుకు పెద్ద ఇంధన కంపెనీలు, ప్రభుత్వ రంగంలోని నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌ఇఇపిసిఒ) వంటి సంస్థలు ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వాలు చొరవతో ఆర్థికాభివృద్ధికి హామీ ఇస్తున్నా, తీవ్రమైన పర్యావరణ, సామాజిక ముప్పు పొంచి ఉంది. ఈశాన్య భారతం పర్యావరణ సమతుల్యత, వ్యవసాయ ఉత్పాదకత, టూరిజం, మొత్తం సుస్థిరతకు ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి. పరిఢవిల్లుతున్న ఖనిజాలు, వాగ్దానాలు, ప్రమాదాలు ఈశాన్య ప్రాంతంలో సున్నపురాయి, బొగ్గు, చమురు వంటి ముఖ్యమైన ఖనిజ సంపద ఉంది. మైనింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వాలు, చమురు అన్వేషణ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యు)లో ప్రయత్నిస్తున్నాయని కేంద్ర గనుల శాఖమంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జిఎస్‌ఐ సాగిస్తున్న పరిశోధనలు ఈ ప్రాంతాన్ని మైనింగ్ హబ్‌గా మారుస్తుందని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు అన్నారు. అసోంలోని దిమా హసావో జిల్లాలోని ఉమ్రాంగ్సో ప్రాంతంలో ఏడు సున్నపురాయి బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. ఇప్పటికే ఐదు బ్లాక్‌ల వేలం పూర్తయింది. మిగిలిన రెండు బ్లాక్‌లను 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలం నాటినుంచి ఈశాన్య భారతంలో వనరుల దోపిడీ సాగుతోంది. అప్పట్లోనే చమురు అన్వేషణ, వనరుల వెలికితీత సాగింది. భారతదేశం చమురు, ఖనిజ ఉత్పత్తికి గణనీయంగా దోహదపడుతున్నప్పటికీ స్థానిక ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడడం లేదు. అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాలకు ఈ ఖనిజ సంపదవల్ల వస్తున్న సంపద, ఆదాయం తక్కువ. ఈ ప్రాంతంలో మైనింగ్‌ను క్రమబద్ధీకరించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణనష్టం అవుతోంది. పర్యావరణ వ్యవస్థ కూడా క్షీణిస్తోంది. అసోంలోని కర్బీ అంగ్లాంగ్ జిల్లాలో ర్యాట్ –హోల్ బొగ్గు తవ్వకాలవల్ల ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రాణ నష్టం అందుకు ఉదాహరణ. చెట్ల నరికివేత, అటవీ నిర్మూలన, కొండలు యథేచ్ఛగా తవ్వివేయడం, చిత్తడి నేలల నాశనం కారణంగా ఈ ప్రాంతంలో తరచు కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతోంది. పెద్ద ఎత్తున మైనింగ్ వల్ల పర్యావరణానికి, ఈ ప్రాంత సుస్థిరతకు ప్రమాదకరంగా పరిణమించేలా ఉంది. ఒకపక్క ఖనిజాల తవ్వకం, మరో పక్క జలవిద్యుత్ ఈశాన్య ప్రాంతం బిజీగా చేసింది. సిక్కింలోని తీస్తా, అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదులపై పెద్ద ఆనకట్టలను నిర్మిస్తున్నారు. పెద్ద ఇంధన కంపనీలు, ప్రభుత్వ రంగ ఎన్‌ఇఇపిసిఒ ఈ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాయి. వాటిలో 2,000 మెగావాట్ల సుబన్సరి దిగువ జలవిద్యుత్ ప్రాజెక్టు, సియాంగ్ ఎగువన బహుళార్థ సాధక ప్రాజెక్టు ఉన్నాయి. 520 మెగావాట్ల తీస్తా స్టేజ్ 5 ప్రాజెక్టు ప్రతిపాదనను ఈ మధ్య రద్దు చేశారు. ఈ ప్రాంతంలోని నదులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఇంధనం, ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనలు చేశారు. కానీ, ఇవి పర్యావరణానికి గణనీయంగా ముప్పుగా మారాయి. సామాజికంగా చాలా నష్టాన్ని తెస్తాయి. ఆనకట్టల నిర్మాణం నదీప్రాంత పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీస్తుంది. అడవులు, వ్యవసాయ భూములను ముంచెత్తుతాయి. స్థానిక ప్రజలు స్థానభ్రంశం పొందుతారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో సియాంగ్ నది అక్కడి ఆదివాసులు, గిరిజన తెగలకు జీవనాడి. ప్రతిపాదనలో ఉన్న మెగా ఆనకట్టలవల్ల ముప్పును ఎదుర్కొంటున్నారు. ఆనకట్టలు నీటి ప్రవాహాన్ని మార్చగలవు జీవవైవిధ్యాన్నీ నాశనం చేయగలవు. ఇప్పటికే భూకంపాలకు గురయ్యే ప్రాంతంలో భూకంప ప్రమాదాలను మరింత పెంచుతాయి. సిక్కింలోని తీస్తా నది ఒకప్పుడు సహజమైన నీటి వనరు. దానిపైన భారీ ప్రాజెక్టులు వచ్చాయి. తీస్తా స్టేజ్ 3, 4 వంటి ప్రాజెక్టులవల్ల నదీ గర్భం క్షీణించింది ప్రవాహ వేగం తగ్గింది. కొండచరియలు విరిగిపడే ప్రమాదాలను పెంచేందుకు తోడ్పడింది. 2013లో సిక్కింలోని తీస్తా డ్యామ్ తెగిపోవడంతో వరదలు సంభవించి, ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటన ఈ ప్రాంతం ఇలాంటి ప్రాజెక్టులకు ఎంత దుర్బలంగా ఉంటుందో తెలుపుతోంది. ఎన్‌ఇఇపిసిఒ ప్రమేయం, రాష్ట్రం పర్యావరణ పరిరక్షణ చర్యల కన్నా పవర్ ఉత్పత్తికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రాజెక్టుల ప్లానింగ్ లోపాలవల్ల ఆనకట్టల దిగువ వరదలకు, నేలకోత మత్స్య సంపద నష్టానికి దారితీస్తున్నాయి. ప్రజల వ్యవసాయం, జీవనోపాధిపైన ప్రభావం చూపాయి. తీస్తా వంటి నదులపై బహుళ ఆనకట్టల కారణంగా సిక్కింలో కీలకమైన పర్యావరణాన్ని దెబ్బతీసింది. ప్రాజెక్టులతో సుందరమైన ప్రకృతి దృశ్యాలు కనుమరుగయ్యాయి. కార్పొరేట్ దిగ్గజాల మద్దతుతో బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు ప్రాజెక్టుల మంజూరుపైనే తప్ప స్థానిక ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణను పట్టించుకోవడం లేదని, లాభాలు, జాతీయ ఇంధన లక్ష్యాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని పర్యవరణ నిపుణులు వాదిస్తున్నారు. ఈశాన్యంలోని కొండ ప్రాంతాలు, భూకంపాలుకు నెలవు. ఇక్కడి దట్టమైన అటవీప్రాంతం కీలకమైనది. సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాలలో కొండచరియలు విరిగి పడే ముప్పు ఉంది. మైనింగ్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకోసం అటవీ నిర్మూలన, కొండలను తవ్వివేయడం వల్ల, చిత్తడి నేలలను చదునుచేయడం వల్ల పర్యావరణ సమస్య మరింత హెచ్చుతుంది. ఆనకట్టల వల్ల నదీ తీరాలు మార్పునకు లోనై, ఆకస్మికంగా ప్రవాహాలు పెరిగే ప్రమాదం మరింత హెచ్చుతుంది. వీటి వల్ల కొండచరియలు విరిగిపడడం, వరదలకు దారితీస్తుంది. వరద నియంత్రణ, జీవవైరుధ్యానికి కీలకమైన ఈ ప్రాంతంలో భూములు ఆక్రమణలకు గురవుతాయి. ఫలితంగా పర్యావరణ ప్రమాదాలు హెచ్చుతాయి. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఈశాన్య ప్రాంత ఖనిజ, జలవిద్యుత్ సామర్థ్యం ఆర్థిక వృద్ధిని నడిపించగలదు. మైనింగ్, ఆనకట్టల నిర్మాణాల్లో ప్రమాదాలను అరికట్టేందుకు కఠినమైన నిబంధనలు అనుసరించడం, పర్యావరణ ప్రభావం అంచనా సమాజ ప్రమేయం చాలా అవసరం. మైనింగ్ విషయంలో శాస్త్రీయ పద్ధతులనే అనుసరించాలి. ర్యాట్ హోల్ మైనింగ్ కార్యకలాపాలను నిషేధించాలి. ఆనకట్టలు ప్రాజెక్టులు పర్యావరణానికి అంతరాయాన్ని తగ్గించడానికి, చిన్న, నదీ ప్రవాహాల వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు స్థానిక వనరుల వల్ల నేరుగా ప్రయోజనం పొందేలా చూడాలి. పర్యాటకం, సేంద్రీయ వ్యవసాయం, పునర్వినియోగ ఇంధన ప్రత్యామ్నాయాలు, సౌరశక్తి, సూక్ష్మ– జలవిద్యుత్ ప్రాజెక్టులువంటి పెట్టుబడి పెట్టాలి. ఈ ప్రాంతంలోని చిత్తడి నేలలు, అడవులు, నదులను సంరక్షించడం, పర్యావరణ పరంగానే కాక ఆర్థిక అవసరం కాదు. దీనివల్ల వ్యవసాయం, టూరిజం, సాంస్కృతిక వారసత్వానికి మద్దతు లభిస్తుంది. ఈశాన్య ప్రాంతం ఒక కీలక దశలో ఉంది. ఈ ప్రాంతంలో ఖనిజసంపద, జలవిద్యుత్ సామర్థ్యం అభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. కానీ, మైనింగ్, మెగా– డ్యామ్‌ల ద్వారా జరుగుతున్న దోపిడీ ప్రస్తుతం పరిణాలు ఈశాన్య ప్రాంతాన్ని పర్యావరణపరంగా, సామాజిక పరంగా విపత్తు ప్రాంతంగా మార్చే ప్రమాదం ఉంది. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాలు, బడా ఇంధన సంస్థలతో కలిసి చమురు వెలికితీత, మైనింగ్‌పరమైన వివాదాల వంటి గత తప్పులనుంచి గుణపాఠం నేర్చుకోవాలి. స్వల్పకాలిక లాభాల కంటే, స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్ ఆర్థిక ఆకాంక్షలను సమతుల్యంచేయడం, దాని పర్యావరణ సాంస్కృతిక ప్రత్యేకతను కాపాడుకోవడంపై ఆధారపడి ఉంది. బాధ్యతాయుతమైన పాలన సమగ్ర అభివృద్ధి ద్వారా మాత్రమే ఈ ప్రాంతం పురోగతికి నమూనాగా ఉద్భవించగలదు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ అసమ్మతి!



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జారి?హొళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం. మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. సోమవారం మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది. డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్‌ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్‌ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

# నష్టాల మామిడి



ధాన్యం, మిర్చి, పొగాకు, అరటి, కోకో, పామాయిల్, కాఫీ, జీడి తాజాగా మామిడి రైతులూ ఆ వరుసలో చేరిపోయారు. పండించిన మామిడి కాయలకు కనీస ధర లేక ఎక్కడ అమ్ముకోవాలో తెలీక ప్రభుత్వ భరోసా కరువై గగ్గోలు పెడుతున్నారు. కన్నబిడ్డల్లా తమ చేతులతో పెంచుకున్న తోటలను నరికేస్తున్న దైన్యం మామిడి రైతులది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటువంటి విపత్కర దృశ్యాలు సాగు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మామిడిని పండ్లల్లో రారాజుగా పిలుస్తారు. అటువంటి మామిడిని సాగు చేసిన రైతు పుట్టెడు కష్టాల్లో కూరుకుపోవడం ఘోర వైపరీత్యం. ఎప్పటి నుంచో చిత్తూరు ప్రాంతం మామిడి సాగుకు ప్రసిద్ధి. తోతాపురి రకం విస్తారంగా సాగవుతుంది. ఎరువులు, పురుగు మందులు, కోత, రవాణా అన్ని ఖర్చులూ కలిపి ఎకరాకు రైతు తక్కువలో తక్కువ పాతిక ముప్పై వేల ఖర్చు వస్తుంది. ఎకరాకు కనీస దిగుబడి పది టన్నులు. కాగా రైతుకు కిలో రూ.3 కూడా రావట్లేదు. చాలా వరకు ఒకటి రెండు రూపాయలకే కొంటున్నారు. ఇంతలా ధర పతనమైన పక్షంలో రైతుకు కన్నీరు తప్ప మరేం మిగులుతుంది? ఆ ఆక్రందనలో పుట్టిందే చెట్ల నరికివేత గోస! రైతుల ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి మామిడి గుజ్జు ఫ్యాక్టరీలు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని, సర్కారు రాయితీ కలుపుకుంటే 12 అవుతుందని లెక్కలు చెప్పింది. సర్కార్ చెప్పిన ధరకు కొనే నాథుడు లేడు. తమ ధర తమదేనని ఫ్యాక్టరీలు మొరాయిస్తున్నాయి. తమ వద్ద గుజ్జు నిల్వలు పేరుకుపోయాయని పొగాకు కంపెనీలకుమల్లే వల్లె వేస్తున్నాయి. ఫ్యాక్టరీల వద్దకు రైతులు తీసుకొచ్చిన లోడ్‌లను రోజుల పర్యంతం అన్‌లోడ్ చేయకుండా నిలిపేస్తున్నాయి. లేదంటే తిప్పి పంపుతున్నాయి. కోసిన కాయలు చెడిపోతుండటంతో రైతుల ఆందోళన అధికమవుతోంది. మరోవైపు మండీలలోనూ ధర తక్కువగా ఉంది. గుజ్జు ఫ్యాక్టరీలకు తోలితే ప్రభుత్వ సబ్సిడీ అయినా వస్తుందని రైతులు అనివార్యంగా ఫ్యాక్టరీలను ఆశ్రయిస్తుండగా ఈ అవకాశాన్ని అవి తమ దోపిడీకి ఉపయోగపెట్టుకుంటున్నాయి. పల్ప్ పరిశ్రమలు మద్దతు ధర అమలు చేయకపోయినా, రైతులను ఇష్టారీతిన దోచుకుంటున్నా ప్రభుత్వానిది చోద్యమే. చిత్తూరు జిల్లాలో అతిపెద్ద జ్యూస్ ఫ్యాక్టరీ అధికార టిడిపికి చెందిన ముఖ్య నాయకుడిదేనన్నది బహిరంగ రహస్యం. ఆ ఫ్యాక్టరీ చేత కనీస మద్దతు ధర అమలు చేయిస్తే తతిమ్మా సంస్థలూ సర్దుకుంటాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాకాలో మామిడి రైతులు నష్టాలపాలవుతున్నా ప్రభుత్వం పల్ప్ సంస్థలపై చర్యలకు సిద్ధం కావడంలేదు. రాష్ట్రంలో మామిడి పంట 12 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. తోతాపురి సాగు ఎక్కువ కాగా చిత్తూరులోనే గరిష్టంగా ఆ రకం సాగవుతోంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు. సీజన్‌లో ధరలు తగ్గకుండా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత. ఎప్పటికో కూసింత సబ్సిడీ ఇస్తామని, కనీస ధర ప్రకటించి, దాని అమలును పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యం. మామిడి గుజ్జు దేశీయ వినియోగంతో పాటు విదేశాలకూ ఎగుమతవుతుంది. ఆ విధంగా ఫ్యాక్టరీలు లాభాలు పోగేసుకుంటాయి. రైతుల దగ్గరకొచ్చేసరికి ధర తగ్గిస్తున్నాయి. రాష్ట్రంలో టెక్నాలజీతో వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామంటూ టిడిపి కూటమి ప్రభుత్వం 'విజన్ 2047'ను ఆవిష్కరించింది. ధాన్యం వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆదాయం వచ్చే తోటలు పెంచమంటోంది. గ్రోత్ ఇంజన్ పంటలుగా పేర్కొన్న పామాయిల్, కోకో వంటి పంటలకు ధర కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. ఐ.టి, ఎ.ఐ, విజిలెన్స్ ఏమయ్యాయో తెలీదు. మామిడి రైతుకు తాను ప్రకటించిన కనీస ధర కిలో రూ.12 దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకపోతే మామిడి రైతుల ఆత్మహత్యలనూ రాష్ట్రం చూడాల్సి వస్తుంది. పొగాకు, పసుపు, మిర్చికి మల్లే మామిడికీ బోర్డు నెలకొల్పి రైతులను ఆదుకోవాలన్న డిమాండ్ సహేతుకమైనది. దానిపై ప్రభుత్వం ఆలోచించాలి.

## భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 10,000 లంచం

## ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన తహసీల్దార్

రంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసిన లంచం వ్యవహారం

తహసీల్దార్, అటెండర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్ చేసిన అధికారులు

బాధితుడి నుంచి రూ.10,000 తీసుకుంటుండగా అరెస్ట్

తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున, అటెండర్ యాదగిరిపై కేసు నమోదు

లంచం అడిగితే 1064కి కాల్ చేయాలని ప్రజలకు ఏసీబీ సూచన



హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అవినీతిపై ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా రంగారెడ్డి జిల్లాలో ఒక తహసీల్దార్, అటెండర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం రైతు నుంచి లంచం డిమాండ్ చేయడమే కాకుండా, ఆ మొత్తాన్ని స్వీకరిస్తుండగా వారిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలంలో ఒక రైతు తన కుటుంబ సభ్యుల పేరిట 22 గుంటల వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. అయితే, ఈ పనిని పూర్తి చేయడానికి తలకొండపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న బి. నాగార్జున, అదే కార్యాలయంలోని అటెండర్ యాదగిరి కలిసి బాధితుడి నుంచి రూ.10,000 లంచం డిమాండ్ చేశారు. అధికారుల తీరుతో విసిగిపోయిన బాధితుడు, నేరుగా ఏసీబీ అధికారులను సంప్రదించి తన గోడు వెళ్లబోసుకున్నారు. అతని ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. ముందుగా అనుకున్న ప్రకారం, మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుదారుడు రూ.10,000 ఇస్తుండగా అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, తహసీల్దార్ నాగార్జున, అటెండర్ యాదగిరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

లంచం అడిగితే ఫిర్యాదు చేయండి: ఏసీబీ

ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం అడిగినా, వేధించినా భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాధితులు తమ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా తమను సంప్రదించవచ్చని అధికారులు వివరించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

## అవును.. నేను అదృష్టవంతుడినే: లాటరీ తగిలిందన్న వ్యాఖ్యలపై సిద్ధరామయ్య స్పందన

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అదృష్టవంతుడంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ వ్యాఖ్య

అవును, అదృష్టం వల్లే ముఖ్యమంత్రిని అయ్యానని బదులిచ్చిన సిద్ధరామయ్య

ఇళ్ల కేటాయింపుల్లో అవినీతి జరిగిందంటూ పాటిల్ ఆరోపణలు

మరికొందరు ఎమ్మెల్యేల నుంచి కూడా ప్రభుత్వ తీరుపై అసంతృప్తి గళం



కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. సొంత పార్టీ నేతల నుంచి వస్తున్న విమర్శలు అధికార పార్టీని ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కేవలం అదృష్టం వల్లే ఆ పదవిలో ఉన్నారంటూ ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు, ముఖ్యమంత్రి అంతే ఘాటుగా సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ మంగళవారం మాట్లాడుతూ, "సిద్ధరామయ్యకు లాటరీ తగిలింది. ఆయన్ను సోనియాగాంధీకి పరిచయం చేసిందే నేను. ఆయన అదృష్టం బాగుండి ముఖ్యమంత్రి అయ్యారు. నాకు ఏ గాడ్ ఫాదర్ లేరు. నేను పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సూర్జేవాలాను కలిసి చెప్పాల్సిందంతా చెప్పా. ఏం జరుగుతుందో చూద్దాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల వీడియో బయటకు రావడంతో రాజకీయ దుమారం రేగింది. ఈ విమర్శలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనదైన శైలిలో స్పందించారు. "అవును.. నేను అదృష్టవంతుడినే. అందుకే ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నాను" అని బదులిచ్చారు.

### అసలేం జరిగింది?

తన నియోజకవర్గమైన అలంద్‌లో పేదలకు ఇళ్ల కేటాయింపులో అవినీతి జరిగిందని ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఇటీవల ఆరోపణలు చేశారు. అయితే, ఈ ఆరోపణలను గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఖండించారు. కేటాయింపులన్నీ పారదర్శకంగానే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ వివాదం తర్వాత మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజు కాజే, బేలూర్ గోపాలకృష్ణ కూడా తమ ప్రభుత్వంపై అసంతృప్తిని వెళ్లగక్కారు.

### రంగంలోకి అధిష్ఠానం

ఎమ్మెల్యేల నుంచి వరుసగా అసమ్మతి స్వరాలు వినిపిస్తుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. పరిస్థితిని చక్కదిద్దేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సూర్జేవాలాను బెంగళూరుకు పంపింది. ఆయన అసంతృప్త ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు ఉండదని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న ఊహాగానాల వెనుక బీజేపీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలు నిలిచిపోవాలనే దురుద్దేశంతోనే బీజేపీ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

# మస్క్ 'కాల్పుల విరమణ'!



ద్వారపాలకులు జయవిజయులు... సత్వర శాపవిమోచనకు ఆయనతో మూడు జన్మల్లో వైరానికి దిగి, ఆయన చేతుల్లోనే హతమారి తిరిగి చేరువవుతారు. ట్రంప్-మస్క్ వైరం నిండా నెల్లాళ్లయినా కొనసాగలేదు. ట్రంప్-మస్క్‌ల బంధం ఏడాది క్రితం వరకూ ఎవరూ ఊహించలేదు. మస్క్ తన దారిన తాను 'ఇన్నొవేషన్ గురు' అనిపించుకుంటూ ప్రయోగాలు చేశారు. భవిష్యత్తంతా ఎలక్ట్రిక్ కార్లదే అని నమ్మి ఖరీదైన టెస్లా కారును ఆవిష్కరించి అందరినీ

అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సభల్లో డోనాల్డ్ ట్రంప్ వెనుకనో, పక్కనో అంతెత్తు గెంతుతూ... ఆయన అధ్యక్షుడయ్యాక తరచుగా వైట్ హౌస్‌కు సంతాన సమేతంగా వస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎలాన్ మస్క్ నాలుగు రోజులపాటు ట్రంప్‌తో బహిరంగ యుద్ధానికి దిగి, ఇంతలోనే బుధవారం నాడు దానికి శుభం కార్డు వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తరచు ఒకటిగానే కనబడే రాజ్యశక్తి, ధనశక్తి నిజంగా కొట్లాటకు దిగితే చివరాఖరికి రాజ్యశక్తిదే పైచేయి అవుతుందని ఈ స్వల్పకాల ఉపాఖ్యానం నిరూపించింది. అధికారంలోకొచ్చినప్పటి నుంచీ ట్రంప్‌కు దాదాపు ప్రతిపక్షం లేదు. ఆయన పాలనపై ఓ కన్నేసి ఉంచాల్సిన అమెరికన్ కాంగ్రెస్ నిరాసక్తంగా ఉంది. వలస విధానం అంశంలో కోర్టులు కాదంటున్నా పంతం నెగ్గించుకుంటున్నారు. ఒకటి రెండు మినహా మిగిలిన విశ్వవిద్యాలయాలు ఆయనకు తలొంచాయి. మీడియా సరేసరి. పర్యవసానంగా ఆయన తలచుకున్నదే ధర్మం, ఆయన అమలుచేసేదే న్యాయం! మన పురాణాల్లో వైరభక్తి అనేది ఒకటుంది. శాపవశాత్తూ శ్రీమహావిష్ణువుకు దూరం కావాల్సివచ్చిన

ఆశ్చర్యపరిచారు. ఆయన ట్విటర్‌ను కొన్నాడు. ఈ భూమికి భవిష్యత్తు లేదని, అంగారకుడిపై ఆవాసాలు నిర్మించుకోవటమే ప్రత్యా మ్నాయమని అందరి చెవుల్లో హోరెత్తుతూ నిజమేనని భ్రమింపజేస్తున్నాడు. ఈలోగా హైపర్‌లూప్ రైళ్ల ఆలోచనను వదిలారు. ఇంతలో డెమాక్రటిక్ పార్టీ పెద్దలతో, ముఖ్యంగా మొన్న అధ్యక్ష ఎన్ని కల్లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కమలా హ్యారిస్‌తో తేడా వచ్చింది. తాను భారీగా విరాళాలి చ్చినా తన కొత్త సాంకేతికతలను నిర్లక్ష్యం చేశారని అలిగాడు. అంతే... ఉదారవాదానికి స్వస్తిపలికి నిరుడు మితవాది ట్రంప్‌కు చేరువయ్యాడు. ఆయన ప్రచార సభలకైన వ్యయంలో అత్యధిక వాటా మస్క్‌దే. దాదాపు 30 కోట్ల డాలర్ల విరాళం ఇవ్వటమే కాదు... వచ్చే ఏడాది నవంబర్‌లో 435 స్థానా లుండే ప్రతినిధుల సభకు జరగబోయే ఎన్నికలకు 10 కోట్ల డాలర్లు ఇవ్వటానికి వాగ్దానం చేశాడు. ట్రంప్-మస్క్‌ల మైత్రి ఉభయతారకమైనది. ట్రంప్‌కు సొంతంగా ఉన్న సామాజిక మాధ్యమం ట్రూత్, మస్క్ నేతృత్వంలోని ఎక్స్ ఒక్కటై అమెరికా ప్రజానీకాన్ని తమ దారికి మళ్లించుకోవటంలో కృతకృత్యులయ్యారు. డెమాక్రటిక్ పార్టీ ప్రచార లోపాలు కూడా తోడవటంతో అవలీలగా ట్రంప్ విజయం సాధించారు. అధికారంలోకొచ్చాక ప్రభుత్వోద్యోగులను సాగనంపే డోజ్‌లో కీలకపాత్ర పోషించాలని మస్క్ ఉబలాటపడినా అది కాస్తా వివేక్ రామస్వామికి పోయింది. 'ఉరితీతలు కాదు... ఊచకోతలే' అంటూ భారీయెత్తున సిబ్బందిని కత్తిరిస్తానని చెప్పిన మస్క్‌కు అది నిరాశ కలిగించినా, త్వరలోనే వివేక్ నిష్క్రమించేలా చేయగలిగారు. తనకు సన్నిహితుడైన జేర్డ్ ఐజాక్ మాన్‌కు అంతరిక్ష సంస్థ నాసా బాధ్యతలు అప్పగించాలన్నది మస్క్ ఆకాంక్ష. అదే జరిగితే సొంత సంస్థ స్పేస్ ఎక్స్‌కు నాసాను తాకట్టుపెడతాడన్న భయం ట్రంప్‌కు లోలోన ఉంది. ఈ సంగతి అర్థమైన నాటినుంచీ మస్క్ రగిలిపోయారు. పర్యవసానంగా ట్రంప్ అత్యద్భుతమని ప్రకటించిన పన్ను కోతల బిల్లును ఆయన తప్పుబట్టారు. ఒకపక్క తాను ప్రభుత్వ సిబ్బందిని సాగనంపి ఖజానా కళకళల్లాడేలా చేస్తుంటే, ప్రభుత్వ రుణభారాన్ని మరో 3 లక్షల కోట్ల డాలర్లకు పెంచే పన్నుల తగ్గింపేమిటన్నది మస్క్ ప్రశ్న. తన కాంట్రాక్టు ముగిశాక మొదటగా ఆయన దీన్నే ఎత్తు కున్నారు. తనతో ఇన్నాళ్లూ కలిసిమెలిసి తిరిగి, మొదటినుంచీ ఈ బిల్లుపై అవగాహన ఉన్న మస్క్ ఇలా విమర్శించే సరికి ట్రంప్ ఆగ్రహం పట్టలేకపోయారు. ఆ తర్వాత జరిగిందంతా బహిరంగ యుద్ధం! వచ్చేసారి ఎన్నికల్లో డెమాక్రాట్లకు ఆర్థిక సాయం అందిస్తానన్న బెదిరింపు మొదలుకొని బాలలపై లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎపిస్టిన్‌తో ట్రంప్‌కు గల సంబంధాలు బయటపెడతాననేవరకూ మస్క్ మాటలు జారారు. ప్రతిగా స్పేస్ ఎక్స్ కాంట్రాక్టులు రద్దుచేస్తానని, ఇవ్వబోయే కాంట్రాక్టులు జెఫ్ బెజోస్ నేతృత్వంలోని బ్లూ ఆరిజన్‌కూ, బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ ఉమ్మడి భాగస్వామ్య సంస్థ యునైటెడ్ లాంచ్ అలయెన్స్‌కూ కట్టబెడతానని ట్రంప్ బెదిరించారు. డెమాక్రాట్లకు విరాళమిస్తే పర్యవసానాలెలా ఉంటాయో చూపిస్తానని హెచ్చరించారు. తీరిగ్గా లెక్కలేసుకున్నాక ఈ కయ్యం వల్ల కలిసొచ్చేదేమీ లేదని మస్క్ గ్రహించినట్టున్నారు. 'కాల్పుల విరమణ' ప్రకటించటంతోపాటు 'సారీ' చెప్పారు. ఏడాది నుంచి అవిభక్త కవలల్లా ఎక్కడికెళ్లినా జంటగా పోతూ, మస్క్‌ను 'సహ అధ్యక్షుడు' అని అందరూ వేళాకోళం చేసేలా వ్యవహరించిన వీరిద్దరూ మునుపటి మాదిరే మళ్లీ సన్నిహితులవుతారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. హృదయం అద్దం లాంటిది, పగిలితే అతకదంటారు. కనుక చెలిమి చిగురించినా మునుపటి స్థాయిలో ఉండకపోవచ్చు. కానీ ఈ ఉపాఖ్యానంలో ప్రపంచ ప్రజానీకం నేర్చుకోవాల్సిన గుణపాఠం ఒకటుంది. వ్యక్తులైనా, పార్టీలైనా పరస్పరం లాభదాయకం, పంపకాలు బాగుంటాయనుకుంటే కూటములు కడతారు తప్ప, తమను ఉద్ధరించటం కోసం కాదని వారు గ్రహించాలి.

# జననాల తగ్గుదల వరమా.. శాపమా?

## భారత్‌లో కనీస రేటు కంటే తక్కువ

## ఇలాగే కొనసాగితే తగ్గనున్న జనాభా

ప్రపంచంలో మరే దేశానికి లేనంతటి యువశక్తి భారత్ సొంతం. మొత్తం జనాభాలోనూ చైనాను అధిగమించి ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచాం. అయితే ప్రపంచవ్యాప్త ట్రెండుకు అనుగుణంగా భారత్‌లో కూడా జననాల రేటు భారీగా తగ్గుముఖం పడుతూ వస్తోంది. జనాభా పెరుగుదల స్థిరంగా కొనసాగాలంటే జననాల (టీఎఫ్‌ఆర్-టోటల్ ఫెర్టిలిటీ) రేటు కనీసం 2.1 ఉండాలి. అంటే ప్రతి మహిళ కనీసం ఇద్దరిని కనాలన్నమాట. దీన్ని భర్తీ రేటుగా పిలుస్తారు. కానీ భారత్‌లో టీఎఫ్‌ఆర్ ఏకంగా 1.9కి పడిపోయిందని 'సంతాన సంక్షోభం' పేరిట ఐక్యరాజ్యసమితి జనాభా కార్యకలాపాల నిధి (యూఎన్‌ఎఫ్‌పీఏ) విడుదల చేసిన తాజా నివేదిక వెల్లడించింది. దాంతో జననాల రేటు తగ్గుదల ప్రభావం మన దేశంపై అంతిమంగా ఎలా ఉండనుందన్న చర్చ జోరందుకుంది.

### ఇదీ పరిస్థితి!

1.9 టీఎఫ్‌ఆర్ కారణంగా భారత్‌లో జనాభా పెరుగుదల నానాటికీ తగ్గి 40 ఏళ్లకు ఆగిపోతుందని యూఎన్‌ఎఫ్‌పీఏ అంచనా వేసింది. అప్పటికి దేశ జనాభా 170 కోట్లకు చేరి అక్కడి నుంచి తగ్గుముఖం పడుతుందని పేర్కొంది. కానీ భారత్‌లో టీఎఫ్‌ఆర్ శరవేగంగా 1.29కు పడిపోతుందని గతేడాది లాన్సెట్ జరిగిన అధ్యయనం శాస్త్రీయంగా అంచనా వేసింది. అదే జరిగితే దేశ జనాభాలో తగ్గుదల 40 ఏళ్లకంటే చాలా ముందే మొదలయ్యే వీలుంది. 1950ల్లో ఒక్కో భారత మహిళ సగటున ఏకంగా ఆరుగురిని కనేది! 1980ల నాటికి అది 4.6కు తగ్గింది. అక్కడినుంచి ఇద్దరు పిల్లలు చాలనే పరిస్థితికి రావడానికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో శ్రమించాల్సి వచ్చింది. చిన్న కుటుంబాలు పరిపాటిగా మారిపోయాయి. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిన కొద్దీ వారు కనే పిల్లల సంఖ్య మరింతగా తగ్గుతూ వస్తోంది. ఎక్కువమందిని కని కెరీర్‌ను పణంగా పెట్టేందుకు వారు ఇష్టపడటం లేదు. పిల్లల పెంపకంలో వారికి భర్త మద్దతు లేకపోవడమూ దీనికి కారణమే.

### ఆందోళన అక్కర్లేదు!

జననాల రేటు (టీఎఫ్‌ఆర్) తగ్గితే జనాభాపరంగా చాలా మార్పులు చోటుచేసుకుంటా యి. ముఖ్యంగా యువ శ్రామిక శక్తి



క్రమంగా తగ్గిపోతుంది. వృద్ధుల సంఖ్య పెరిగిపోతుంది. "2050 నాటికి భారత జనాభాలో వృద్ధుల సంఖ్య ఐదో వంతుకు చేరుతుంది. చైనాది ప్రస్తుతం ఇదే పరిస్థితి. ఒకే సంతానం నిబంధనను దశాబ్దాలుగా కఠినంగా అమలు చేయడమే అందుకు కారణం" అని జనాభా నిపుణులు చెబుతున్నారు. "జనాభా పెరుగుదలను బాగా తగ్గించిన దక్షిణాది రాష్ట్రాలన్నీ దాని పర్యవసానాలను ఇప్పటికే అనుభవిస్తున్నాయి. మొత్తం 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో టీఎఫ్‌ఆర్ ఇప్పటికే 2.1 కంటే చాలా తక్కువకు పడిపోయింది. బిహార్ (3), మేఘాలయ (2.9), ఉత్తరప్రదేశ్ (2.7) వంటివి మాత్రమే ఇందుకు మినహాయింపు" అని ఇంటర్నేషనల్ ఇన్‌స్టి ట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ డెమోగ్రఫీ ప్రొఫెసర్ శ్రీనివాస్ గోలి వివరించారు. "అంతమాత్రాన టీఎఫ్‌ఆర్ తగ్గుదలను చూసి ఇప్పటికిప్పుడు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. దీనివల్ల కార్మిక శక్తి భారీగా తగ్గుతుందన్నది అపోహ మాత్రమే. నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ప్రాంతాల మధ్య వలసలను మరింతగా ప్రోత్సహించడం ద్వారా సమస్యను సులువుగా అధిగమించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. అయితే వృద్ధుల సంఖ్య పెరుగుదల ఒక్కటే మున్ముందు భారత్‌కు సమస్యగా మారే ఆస్కారముందని ఆయన అంచనా వేశారు. "వయోపరమైన అంతరం నానాటికీ పెరిగిపోయి చివరికి పెద్దవాళ్ల ఆలనాపాలనా చూసే వారసుల సంఖ్య తగ్గిపోతుంది. ఆ పరిస్థితుల్లో వృద్ధుల సంరక్షణకు అవసరమైన వసతులు, ప్రభుత్వపరమైన సౌకర్యాలు మన దగ్గర బాగా తక్కువే" అని గుర్తు చేశారు. 60-75 ఏళ్ల వయసు వారికి ఇప్పటిమాదిరిగా తగిన ఉపాధి అవకాశాలు కూడా మున్ముందు సవాలుగానే మారవచ్చని అహ్మదాబాద్‌లోని ఎల్‌జే వర్సిటీ ప్రొఫెసర్ అమితాబ్ కుందు అభిప్రాయపడ్డారు.

# న్యూయార్క్ మేయర్ రేసులో మీరా నాయర్ కుమారుడు

పోటీలో ముందంజలో ఉన్న జోహ్రాన్ క్వామి మమ్‌దానీ

ఆకట్టుకుంటున్న ఎన్నికల అజెండా

దక్షిణాసియా మూలాలను గుర్తుచేస్తూ ప్రచారం



ప్రఖ్యాత సినీ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడు, ఇండియన్-అమెరికన్ రాజకీయ నాయకుడు జోహ్రాన్ క్వామి మమ్‌దానీ అమెరికా వాణిజ్య రాజధాని న్యూయార్క్ మేయర్ పదవికి పోటీ పడుతున్నాడు. ఒడిశాలో జన్మించిన మీరా నాయర్ 'మీరాబాయి ఫిలిమ్స్'బ్యానర్ కింద పలు చిత్రాలు నిర్మిండడంతోపాట దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. కామసూత్ర, మాన్‌సూన్ వెడ్డింగ్, సలామ్ బాంబే వంటి చిత్రాలతో ఆమె సంచలనం సృష్టించారు. డెమొక్రటిక్ పార్టీ సభ్యుడైనా ఆమె కుమారుడు మమ్‌దానీ ప్రస్తుతం న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. న్యూయార్క్ సిటీ మేయర్ ఎన్నికలు త్వరలో జరుగబోతున్నాయి. ఈ పదవికి మాజీ గవర్నర్ ఆండ్రూ కౌమో పేరు ప్రస్తుతం ప్రముఖంగా వినిపిస్తోంది. మరోవైపు ఆయనకు మమ్‌దానీ గట్టి పోటీనిస్తున్నాడు. నిధుల సేకరణ, నూతన ఆలోచనలు, ఆశయాలతోపాటు టెక్నాలజీని విస్తృతంగా వాడుకుంటూ జనాదరణ పొందే ప్రయత్నం చేస్తున్నాడు. ఆండ్రూ కౌమోను ఓడించడం ఖాయమని ధీమాగా చెబుతున్నాడు. ఒకవేళ మమ్‌దానీ అనుకున్న లక్ష్యం సాధిస్తే.. న్యూయార్క్ సిటీకి మొట్టమొదటి ముస్లిం మేయర్‌గా, తొలి ఇండియన్-అమెరికన్ మేయర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.

### ఎవరీ మమ్‌దానీ?

జోహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబర్ 18న ఉగాండాలోని కంపాలాలో జన్మించాడు. ఆయన తండ్రి మహమూద్ మమ్‌దానీ, తల్లి మీరా నాయర్. మహమూద్ మమ్‌దానీ ఉగాండాతో ప్రముఖ మార్క్సిస్ట్ పండితుడు. జోహ్రాన్‌కు ఐదేళ్ల వయసున్నప్పుడు ఆ కుటుంబం దక్షిణాఫ్రియాలోని కేప్‌టౌన్‌కు చేరుకుంది. రెండేళ్ల తర్వాత అమెరికాలోని న్యూయార్క్‌లో స్థిరపడింది. జోహ్రాన్ మమ్‌దానీకి 2018లో అమెరికా పౌరసత్వం లభించింది. బ్రాంక్స్ హైస్కూల్ ఆఫ్ సైన్స్‌తోపాటు బౌడిన్ కాలేజీలో విద్యాభ్యాసం చేశాడు. కాలేజీలో ఉన్నప్పుడు రాజకీయాలపై ఆసక్తి చూపించేవాడు. స్థానికంగా రాజకీయ, సేవ కార్యక్రమాల్లో వాలంటరీగా సేవలందించేవాడు. 2017లో డెమొక్రటిక్ సోషలిస్టు ఆఫ్ అమెరికా అనే సంస్థలో చేరాడు. తర్వాత డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా 2020, 2021, 2022, 2024లో న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. క్వీన్స్ 36వ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. చట్టసభల్లో చురుగ్గా పని చేస్తున్నాడు. 20 బిల్లును ప్రతిపాదించగా, అందులో మూడు బిల్లులు చట్టాలుగా మారాయి. న్యూయార్క్ మేయర్ రేసులో 2024 అక్టోబర్ 23న అడుగుపెట్టాడు. జోహ్రాన్ మమ్‌దానీలో మంచి కళాకారుడు కూడా ఉన్నాడు. 2019లో 'నానీ'పేరిట ఒక మ్యూజిక్ వీడియో విడుదల చేశాడు. షియా ముస్లిం మతస్థుడైన మమ్‌దానీ ఇటీవలే రమా దువాజీని వివాహం చేసుకున్నాడు. ఆమె సిరియాలో జన్మించారు. పలు పత్రికల్లో చిత్రకారిణిగా పనిచేశారు. మమ్‌దానీ దంపతులు క్వీన్స్‌లోని అస్టోరియాలో నివాసం ఉంటున్నారు.

### పాలస్తీనాకు మద్దతు

మమ్‌దానీ ఎన్నికల అజెండా ప్రజలను ఆకట్టుకుంటోంది. నగరంలో అద్దెలపై ఫ్రీజింగ్ విధిస్తానని, రవాణా, శిశు సంరక్షణ సేవలు ఉచితంగా అందిస్తానని, కనీస వేతనాన్ని 30 డాలర్లకు పెంచుతానని మమ్‌దామీ హామీ ఇస్తున్నారు. ఇక ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలో మమ్‌దానీ పాలస్తీనాకు బహిరంగంగా మద్దతు పలుకుతున్నాడు. గాజాలో వెంటనే కాల్పుల విరమణ పాటించాలని ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేస్తున్నారు. అన్ని రకాల వివక్షకు ఆయన బద్ధవ్యతిరేకి. అలాగే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను మమ్‌దానీ నిశితంగా విమర్శిస్తున్నాడు. ఎన్నికల ప్రచారంలో తన దక్షిణాసియా మూలాలను పదేపదే గుర్తుచేస్తున్నాడు. హిందీ భాషలో ఒక వీడియో విడుదల చేశాడు. ఇందులో బాలీవుడ్ సినిమాలు, డైలాగ్‌ల ప్రస్తావన ఉంది. బిలియనీర్స్ కే పాస్ ఆల్రెడీ సబ్ కుచ్ హై, అబ్ ఆప్‌కా టైమ్ ఆయేగా(ధనవంతులకు అన్నీ ఉన్నాయి. ఇప్పుడు మీ వంతు వస్తుంది) అని ఓటర్లకు చెబుతున్నాడు. ఈ నెల 24న మేయర్ ఎన్నిక జరుగనుంది. ర్యాంక్డ్%-%చాయిస్ వోటింగ్ సిస్టమ్ ద్వారా మేయర్‌ను ఎన్నుకుంటున్నారు. అంటే ఓటర్లు తమ ప్రాధాన్యత ప్రకారం ఐదుగురు అభ్యర్థులకు ర్యాంకులు ఇస్తారు. ఈ ర్యాంకుల్లో అగ్రస్థానంలో నిలిచిన అభ్యర్థికి మేయర్ పదవి లభిస్తుంది.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com
బుధవారం - 02 - జూలై - 2025


# నటవారసులు ఈసారైనా గట్టెక్కుతారా?



స్టార్ కిడ్స్ ఇప్పుడు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సినీపరిశ్రమల్లో మారిన పరిస్థితులు వారసులకు అనుకూలంగా లేవు. కేవలం స్టార్ల పిల్లలను మాత్రమే ఆదరించే పరిస్థితులు లేనే లేవు. ప్రతిభ ఉంటే ఇన్ సైడర్ ఔట్ సైడర్ అనే తేడా ఏం లేదు. ఫుల్ మీల్స్ పక్కాగా అందించే ఏ ఆర్టిస్టుకైనా ఇప్పుడు పెద్ద తెర- చిన్న తెర అవకాశాలకు కొదవేమీ లేదు. చాలామంది ఔట్ సైడర్స్ ఇప్పుడు ఇండస్ట్రీని ఏలుతున్నారు. అయినా నటవారసులు వస్తున్నారు! అంటే అంతో ఇంతో క్రేజ్ ఉంటుంది. కానీ ఇటీవల నటవారసులు ఎవరూ ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేక చతికిలబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇంతకుముందు నాదనియాన్ చిత్రంతో బాలీవుడ్ కి పరిచయం అయిన బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ నటవారసుడు ఇబ్రహీం అలీఖాన్ తన తొలి చిత్రంతో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. అతడి లుక్స్ బావున్నా నటన, అభినయం, డైలాగ్ డెలివరీపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అతడు కనీస మాత్రంగా కూడా నటించలేకపోయాడని, తండ్రితో పోలిస్తే పూర్ క్వాలిటీస్ తో నిరాశపరిచాడని విమర్శించారు. అయినా ఇబ్రహీంకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. మొదటి ప్రయత్నం ఫ్లాపైనా వరుసగా రెండు మూడు చిత్రాల్లో నటించేస్తున్నాడు. ఇప్పుడు అతడు మేటి కథానాయిక రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీతో కలిసి ఓ రొమాంటిక్ చిత్రంలో నటించనున్నాడు. రాషా ఇప్పటికే అజయ్ దేవగన్ మేనల్లుడు అమన్ దేవగన్ డెబ్యూ ఇచ్చిన ఆజాద్ చిత్రంలో కథానాయికగా నటించింది. యంగ్ బ్యూటీ నటన, డ్యాన్సులకు యూత్ ఫిదా అయిపోయారు. రాషా అందచందాలు ఇండస్ట్రీలో షివరింగ్ పుట్టిస్తున్నాయి. ఆజాద్ ఫ్లాపైనా రాషాకు మాత్రం గుర్తింపు దక్కింది. ఇక అజయ్ దేవగన్ మేనల్లుడికి కూడా అంతగా గుర్తింపు దక్కలేదు. అందుకే ఇప్పుడు ఫ్లాప్ స్టార్ కిడ్ ఇబ్రహీం సరసన రాషా తడాని నటిస్తోంది అనగానే సర్వత్రా వ్యతిరేకత నెలకొంది. అయితే రాషా కారణంగా ఇబ్రహీంకి హిట్టొస్తుందని కొందరు జోశ్యం చెబుతున్నారు. సాధ్యమైనంత తొందర్లోనే రాషా తడానీ టాలీవుడ్ లో కూడా అడుగుపెడుతుందని అంతా భావిస్తున్నారు. రొమాంటిక్ కామెడీతో తెరకు పరిచయమైన ఇబ్రహీం సర్జమీన్, డిలర్ లాంటి చిత్రాలలో సీరియస్ పాత్రలలో కనిపిస్తాడు. తదుపరి రాషా తడానీతో కలిసి పూర్తి రొమాంటిక్ డ్రామాలో కనిపిస్తాడని సమాచారం. ప్రస్తుతం ఇబ్రహీం- రాషా తడానీ తమ చిత్రం కోసం వర్క్‌షాప్‌లకు అటెండవుతున్నారు. నటవారసులు ఈసారైనా గట్టెక్కుతారా లేదా? అన్నది వేచి చూడాలి.




# సన్నీలియోన్ మెరుపులు ఉరుములు



మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. శృంగార తార సన్నీలియోన్ కొంత కాలంగా నటనా కెరీర్ పరంగా స్తబ్ధుగా ఉన్న సంగతి తెలిసిందే. సరోగసీలో మామ్ అయిన సన్నీలియోన్, తన కిడ్స్ పెంపకం బాధ్యతను నిర్వహిస్తూనే, పలువురు పిల్లలను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సన్నీ - ది బెస్ట్ మామ్! అన్న మంచి పేరు తెచ్చుకుంటోంది. యుక్తవయసులో తన జీవనశైలికి భిన్నమైన లైఫ్ స్టైల్ తన పిల్లలకు ఇవ్వాలని తపిస్తోంది ఈ బాధ్యతాయుతమైన మమ్. మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా సన్నీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇది వెండి తళుకుల గౌన్. సిల్వర్ లైనింగ్ ట్రెంచ్ కోట్ తో ఒక మైమరపు. మెరుపులు మిరుమిట్ల బ్లౌజ్ దానికి సరిపోయే స్కర్ట్ ధరించిన సన్నీలియోన్ ఎంతో అందంగా కనిపిస్తోంది. తన అందాలను ఎలివేట్ చేస్తున్న ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, కాంబినేషన్ లాంగ్ సిల్వర్ కోట్ ని ఎంపిక చేసుకుని మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం సన్నీ స్పెషల్ లుక్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. -సన్నీ కిల్లింగ్ ఎగైన్- అంటూ అభిమానులు ఈ ఫోటోలను వైరల్ గా షేర్ చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే, సన్నీలియోన్ ప్రస్తుతం ఓ సౌత్ సినిమాలో నటిస్తోంది. తమిళం - తెలుగులో తెరకెక్కుతున్న ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ దశకు చేరుకుంది. టైటిల్ లాంచ్ సహా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు సన్నీ లియోన్ హాలీవుడ్‌లో అరంగేట్రం చేయనుందని సమాచారం. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రంలో సన్నీ ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక సైనికురాలిగా కనిపిస్తుంది. ఇప్పటికే సెట్స్ నుంచి కొన్ని ఫోటోలు లీకయ్యాయి. సైనిక దుస్తులు ధరించి, ఆయుధం పట్టుకుని వార్ జోన్‌లో తీవ్ర పరిస్థితుల్లో సన్నీ కనిపిస్తోంది. సన్నీ చివరిసారిగా ఎంటీవీ స్ప్లిట్స్‌విల్లా ఎక్స్5 హోస్ట్‌గాను కనిపించింది. తదుపరి నెట్‌ఫ్లిక్స్ ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతోందని, పలు దక్షిణాది చిత్రాల్లో నటించనుందని కూడా తెలుస్తోంది.

# 'తమ్ముడు' రిలీజ్ ట్రైలర్.. ఎలా ఉందంటే?





టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. ఇప్పుడు తమ్ముడు మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్ అయిన నితిన్.. ఇప్పుడు ఆయన బ్లాక్ బస్టర్ హిట్ మూవీ టైటిల్ తోనే సందడి చేయనున్నారు. అక్క-తమ్ముడు సెంటిమెంట్ స్టోరీతో థియేటర్స్ లోకి రానున్నారు. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న తమ్ముడు సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. నితిన్ సరసన కాంతార ఫేమ్ సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సీనియర్ నటి లయ కీలక పాత్ర పోషిస్తున్నారు. సౌరభ్ సచ్ దేవా, స్వాసిక, హరితేజ, చమ్మక్ చంద్ర తదితరులు ఇతర పాత్రల్లో యాక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న తమ్ముడు మేకర్స్.. జూలై 4న సినిమాను వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. అందుకు గాను ఇప్పుడు ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు. అందులో భాగంగా ఇప్పుడు మరో ట్రైలర్ ను తీసుకొచ్చారు. రిలీజ్ ట్రైలర్ పేరుతో గ్లింప్స్ ను విడుదల చేశారు. "మా అమ్మ చనిపోయింది.. అమ్మ అయినా నాన్న అయినా అన్నీ అక్కే.." అంటూ నితిన్ చెబుతున్న బ్యాక్ గ్రౌండ్ డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. చిన్నప్పుడు నితిన్ ను ఆడిస్తున్నట్లు లయ కనిపించారు. ఆ తర్వాత తమ్ముడు అనిపించుకోలేవ్ అంటూ దూరంగా వెళ్తున్నట్లు చూపించారు. అనంతరం మొత్తం చిన్న చిన్న సీన్స్ ను చూపించిన మేకర్స్.. స్టోరీని రివీల్ చేశారు. అదే సమయంలో నితిన్.. తన అక్కకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని ప్రామిస్ చేస్తారు. అక్కడి నుంచి ట్రైలర్ యాక్షన్ మోడ్ లోకి వెళ్ళిపోయింది. వేరే లెవెల్ లో యాక్షన్ సీన్స్ లో నితిన్ నటించినట్లు ఉన్నారు. ఆ తర్వాత ఓ ప్రాంతాన్ని మంటబెట్టినట్లు చూపించారు మేకర్స్. చివర్లో నితిన్.. వాడు ఒప్పుకున్నా తాను ఒప్పుకోను అంటూ చెప్పిన డైలాగ్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. మొత్తానికి రిలీజ్ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందరినీ ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. మెయిన్ గా ట్రైలర్ ప్రామిసింగ్ గా ఉందనే చెప్పాలి. నితిన్ మరోసారి సెటిల్డ్ గా నటించారు. యాక్షన్ సీన్స్ లో అదరగొట్టారు. లయ గట్టి రీఎంట్రీ ఇస్తున్నట్లు ఉన్నారు. దిల్ రాజు ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. వేణు శ్రీరామ్ మార్క్ కనిపించింది. అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ పెర్ఫెక్ట్ గా సెట్ అయింది. మరి సినిమా ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి.

# రాబోయే సినిమాలైనా కిక్కిచ్చేనా..?




ఈ స్థితిలో నేటి నుండి మొదలుకానున్న సెకండాఫ్‌పై ఎగ్జిబిటర్లు, ట్రేడ్ వర్గాలు భారీ ఆశలు పెట్టుకున్నారు. : తెలుగు చిత్రసీమలో ఈ ఏడాది మొదటి ఆరు నెలలు బాక్సాఫీస్ వద్ద అంతగా కలెక్షన్స్ ఏమి రాలేదు. కొన్ని మాత్రమే ఓ మోస్తరుగా మంచి కలెక్షన్స్ అందుకోగా డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబ్యూటర్స్ వివాదాలతో ఇండస్ట్రీలో ఊహించని సమస్యలు ఎదురయ్యాయి. ఇక కొన్ని అంచనాలు మించి ఆకట్టుకున్నా చాలా సినిమాలు నిరాశనే మిగిల్చాయి. పెద్ద సినిమాలెక్కడ? ఫెస్టివల్ సీజన్ అసలు ఏమీ తీసుకురాలేదన్న చర్చ నడిచింది. కానీ ఇప్పుడు టాలీవుడ్ ఫుల్ ఫోకస్ మొత్తం రెండో భాగంపైనే ఉంది. ఎందుకంటే నిజమైన బాక్సాఫీస్ గేమ్ ఇప్పుడు మొదలుకానుంది. జనవరిలో సంక్రాంతికి వస్తున్నాం డాకు మహారాజ్ సినిమాలు మంచి వసూళ్లు సాధించాయి. ఫిబ్రవరిలో మాత్రం తండేల్ ఒక్కటే నిలిచింది. మార్చిలో కోర్ట్ మరియు మ్యాడ్ స్క్వేర్ ఆకట్టుకున్నా.. మిగతా సినిమాలన్నీ ఆవిరయ్యాయి. ఏప్రిల్‌లో హిట్ ఏదీ లేదు. మే నెలలో హిట్ 3: ది థర్డ్ కేస్, సింగిల్ సినిమాలు ఓ మోస్తరుగా నిలిచాయి. జూన్‌లో మాత్రం కుబేర కన్నప్ప సినిమాలు ఓ రేంజ్‌లో కలెక్షన్ల దూకుడు చూపించాయి. అయితే ఫస్ట్ హాఫ్‌లో పెద్ద సినిమాలు తక్కువగా ఉండడం గమనార్హం. ప్రేక్షకులు ఎదురుచూస్తున్న భారీ సినిమాలు ఒక్కటి కూడా గత ఆరు నెలల్లో రాలేదు. ఈ స్థితిలో నేటి నుండి మొదలుకానున్న సెకండాఫ్‌పై ఎగ్జిబిటర్లు, ట్రేడ్ వర్గాలు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే భారీ స్టార్లతో రూపొందుతున్న పలు పాన్ ఇండియా చిత్రాలు జూలై నుంచి విడుదలకు సిద్ధమవుతున్నాయి. హరి హర వీర మల్లు సినిమాను జూలై 24న రిలీజ్ చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అదే సమయంలో విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ మూవీ జూలైలో విడుదల చేయాలన్న ఉద్దేశంతో ఉండగా.. ఇప్పుడు అది ఆగస్టుకు మళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా, నితిన్ - వేణు శ్రీరామ్ కాంబినేషన్‌లో వస్తున్న తమ్ముడు సినిమా జూలై 4న విడుదల కానుంది. ఈ సినిమాలతో పాటు.. ఓజి, అఖండ 2, మిరాయ్, విశ్వంభర, ద రాజా సాబ్ లాంటి భారీ చిత్రాలు కూడా రెండో భాగంలో విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో కొన్ని చారిత్రక అంశాలతో, మరికొన్ని పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్లుగా ఉండడం విశేషం. ప్రేక్షకులు ఇప్పటికే ఈ సినిమాలపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. పోస్టర్లు, టీజర్లు కూడా హైప్‌ను పెంచుతున్నాయి. ఇక మొత్తంగా చూస్తే.. టాలీవుడ్‌కు 2025లో నిజమైన పరీక్ష ఇప్పుడు మొదలవుతోంది. మొదటి ఆరు నెలలు నిదానంగా సాగినా.. రెండో భాగం దూసుకెళ్తుందని ఆశిస్తున్నారు. వాస్తవానికి ఇండస్ట్రీ ఉత్సాహంగా ఉండాలంటే.. ఒక్కటి కాదు, వరుస విజయాలు అవసరం. అందుకు అవసరమైన కంటెంట్ ఈ రెండో భాగంలో కనిపిస్తోంది. మరి ఈసారి టాలీవుడ్ ఎలాంటి విజయాలను అందుకుంటుందో చూడాలి.

# పొట్టి గౌనులో స్టార్ కిడ్









ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఎంతో మంది స్టార్ కిడ్స్‌లో సారా అలీ ఖాన్ ఒకరు. ఈమె సినిమాలపై ఆసక్తితో 2018లో కేదార్‌నాథ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని కట్టబెట్టింది. దాంతో సారా అలీ ఖాన్ కి బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాది ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిల్లో మర్డర్ ముబారక్ లో సారా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఏ వాటన్ మేరే వాటన్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఈ ఏడాదిలోనూ సారా అలీ ఖాన్ బిజీ బిజీగా ఉంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఎక్కువ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా కూడా నటిగా ఆమెకు పాజిటివ్ రెస్పాన్స్‌ను తెచ్చి పెట్టింది. ఆకట్టుకునే అందంతో పాటు నటిగా మంచి ప్రతిభ కనబర్చడంతో పాటు, స్టార్ కిడ్ కావడం వల్ల వరుస ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తండ్రి సైఫ్ అలీ ఖాన్ వారసత్వంను పునికి పుచ్చుకున్న సారా అలీ ఖాన్ తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను ఇండస్ట్రీలో సొంతం చేసుకుంది. ఎంట్రీకి వారసత్వం ఉపయోగపడ్డా, కెరీర్‌లో ముందుకు సాగడానికి మాత్రం సారా చాలా కష్టపడుతుంది. ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకోవడం కోసం తన బరువును చాలా తగ్గించుకుంది. సోషల్ మీడియాలో సారా అలీ ఖాన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 45 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న సారా అలీ ఖాన్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పొట్టి గౌనులో ఆకట్టుకుంది. ఈ రేంజ్‌లో అందాల ఆరబోత కేవలం సారా అలీ ఖాన్‌కే సాధ్యం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందంగా కనిపించే సారా అలీ ఖాన్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. స్కిన్ టోన్ ఔట్ ఫిట్‌లో సాధారణంగా ముద్దుగుమ్మలు ఎబ్బెట్టుగా ఉంటారు. కానీ ఈ ఫోటోల్లో మాత్రం ఆమె చాలా అందంగా కనిపిస్తుంది. అంతే కాకుండా అంతకు మించి అన్నట్లుగా ముద్దుగుమ్మ ఆకట్టుకుంటూ ఉంది. కొలంబియా యూనివర్శిటీ నుంచి పట్టా పొందిన సారా అలీ ఖాన్ 2018లో యాక్టింగ్ కెరీర్‌ను మొదలు పెట్టింది. తండ్రి ఇండస్ట్రీలో ఉండటంతో పాటు ఆమె తల్లి అమృతా సింగ్ సైతం ఇండస్ట్రీకి సంబంధం ఉన్న వ్యక్తి కావడంతో ఎంట్రీ ఈజీగానే లభించింది. సింబా సినిమాలో ఈమె చేసిన కమర్షియల్ పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. సూపర్ హిట్ సినిమాలతో పాటు అట్టర్ ఫ్లాప్ సినిమాలు కూడా ఈమె ఖాతాలో ఉన్నాయి. వాటన్నింటిని బ్యాలన్స్ చేస్తూ ఈ అమ్మడు కెరీర్‌లో ముందుకు సాగుతుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉన్న సారా అలీఖాన్ బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు సంపాదించింది. సౌత్‌లోనూ ఈమె నటించాలని చాలా మంది కోరుకుంటున్నారు. అది ఎప్పుడు సాధ్యం అవుతుందో చూడాలి.

# ఢిల్లీకి తంగంతో వెళ్లనున్న 'పెద్ది'




రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌తో సాగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌కి కదా సినిమాను విడుదల చేసేది అని తాపీగా బుచ్చిబాబు షూటింగ్ చేయడం లేదు. చాలా స్పీడ్‌గా సినిమాను పూర్తి చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్‌ను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి అయింది. మరో వైపు భారీ యాక్షన్ ఎపిసోడ్స్, పాటల చిత్రీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే అక్టోబర్ లేదా నవంబర్ వరకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడట. త్వరలో మరో షెడ్యూల్‌కి బుచ్చిబాబు ప్లాన్ చేశాడని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. 'పెద్ది' సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్‌ను జులై 12 నుంచి ఢిల్లీలో ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అక్కడికి వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అక్కడ దాదాపు వారం నుంచి పది రోజుల పాటు షూటింగ్ ఉండనుందట. రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లపై రొమాంటిక్ సీన్స్ షూటింగ్ జరపనున్నారని తెలుస్తోంది. అతి త్వరలోనే పెద్ది సినిమా నుంచి కీలక అప్‌డేట్ రాబోతుంది. అందులో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లు ఉంటారనే వార్తలు కూడా వస్తున్నాయి. మొత్తానికి ఢిల్లీ షెడ్యూల్‌లో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌ల కాంబో రొమాంటిక్ సీన్‌లు షూట్ చేసిన తర్వాత ఒక పాట చిత్రీకరణ కూడా ఉండబోతుందట. ఎన్టీఆర్‌తో కలిసి దేవర సినిమాలో నటించిన జాన్వీ కపూర్ ఆ వెంటనే రామ్ చరణ్ పెద్ది సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. దేవర సినిమాలో తంగం పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌కి పరిచయం అయింది. ఆ సినిమాలో నటనకు పెద్దగా స్కోప్ దక్కలేదు. కేవలం గ్లామర్ షో కి మాత్రమే జాన్వీ కపూర్ పరిమితం అయింది. కానీ పెద్ది సినిమాలో అలా ఉండదని తెలుస్తోంది. కచ్చితంగా దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమాలో జాన్వీ కపూర్ పాత్రకు సరైన వెయిట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తన గత చిత్రం ఉప్పెనలో హీరోయిన్ పాత్రకు ఉన్న ప్రాముఖ్యత ఏంటో తెలిసిందే. అందుకే ఈ సినిమాలోనూ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మెగా కాంపౌండ్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం పెద్ది సినిమా షూటింగ్ ఢిల్లీ షెడ్యూల్ తర్వాత మరో రెండు షెడ్యూల్స్‌లో పూర్తి చేయనున్నట్లు సమాచారం అందుతోంది. సినిమాలో రామ్ చరణ్ క్రీడాకారుడిగా కనిపించ బోతున్నాడు. సాధారణంగా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ మూవీ అంటే ఒకే గేమ్ ఉంటుంది. కానీ ఈ సినిమాలో చాలాగేమ్స్‌ను ప్రేక్షకులు చూడబోతు న్నారు. భారీ పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆయన క్యాన్సర్‌ను జయించి ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నాడు. మరోషెడ్యూల్‌లోనూఆయన నటించే అవకాశాలు ఉన్నాయి.ఏఆర్ రెహమాన్ అందిస్తున్న సంగీతం ఈ సినిమాకు ప్రధానఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

# మెగా 'విశ్వంభర' లో నాగిని ఏం చేయబోతుంది?



కీరవాణి సంగీతాన్ని అందిస్తున్న విశ్వంభర నుంచి మెల్ల మెల్లగా పాటలను విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' సినిమా ముందుగా అనుకున్న ప్రకారం 2025 సంక్రాంతికి రావాల్సింది. ఆ సంక్రాంతి పోయి ఆరు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు విశ్వంభర వచ్చేది ఎప్పుడు అనే క్లారిటీ లేదు. ఒకానొక సమయంలో విశ్వంభర సినిమా గురించి మాట్లాడుకోవడం కూడా మానేశారు. సినిమా ఔట్ పుట్ విషయంలో అసంతృప్తిగా ఉన్న కారణంగా వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో ఎక్కువ సమయం తీసుకోవాలని నిర్ణయించారు. అందుకే నెలల తరబడి విశ్వంభర వాయిదా వేస్తూ వస్తున్నారు. సినిమాకు సంబంధించిన ఫైనల్ షెడ్యూల్ సైతం పూర్తి చేయాల్సి ఉందట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం షూటింగ్ చివరి షెడ్యూల్‌కి ఏర్పాట్లు చేస్తున్నారు. వీఎఫ్ఎక్స్ వర్క్ ఒక వైపు జరుగుతూ ఉంటే మరో వైపు షూటింగ్ ఫినిష్ చేయాలని భావిస్తున్నారు. ప్రధానంగా ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌ను ఈ చివరి షెడ్యూల్‌లో షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలాను ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌కి ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరిగింది. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఊర్వశి రౌతేలా కాకుండా బాలీవుడ్ మరో బ్యూటీ మౌని రాయ్‌ను ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌కి తీసుకోవాలని నిర్ణయించారని తెలుస్తోంది. మౌని రాయ్ టాలీవుడ్‌లో ఈ ఐటెం సాంగ్‌తో ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇప్పటి వరకు ఆమె తెలుగులో నటించకున్నా బుల్లి తెర ప్రేక్షకులకు సుపరిచితురాలు. హిందీలో సూపర్ హిట్ అయిన పలు సీరియల్స్‌లో మౌని రాయ్ నటించింది. ప్రధానంగా నాగినిగా మౌని రాయ్ ఉత్తర భారతంతో పాటు దక్షిణ భారతంలోనూ ఫేమస్ అయింది. ఆ మధ్య బ్రహ్మాస్త్ర సినిమాలో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించడంతో దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. ఇలా మౌని రాయ్ సినిమాలు, సీరియల్స్‌తో పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ కచ్చితంగా విశ్వంభర సినిమాకు హెల్ప్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ మధ్య కాలంలో విశ్వంభర ఐటెం సాంగ్ గురించి ప్రముఖంగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఒక ప్రత్యేక ట్యూన్‌ను రెడీ చేయించారని, ఇతర పాటలతో పోల్చితే ఈ ఐటెం సాంగ్ చాలా స్పెషల్‌గా ఉంటుందని అంటున్నారు. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్న విశ్వంభర నుంచి మెల్ల మెల్లగా పాటలను విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష హీరోయిన్‌గా నటించగా, హీరో సిస్టర్స్ పాత్రలో ఐదు.. ఆరు మంది హీరోయిన్స్ నటించారని తెలుస్తోంది. సినిమాలో భారీ తారాగణం ఉండబోతుంది. అంతే కాకుండా ఈ సినిమా భారీ సోషియో ఫాంటసీ సినిమాగా ప్రచారం చేస్తున్నారు.



చిరంజీవి చాలా ఏళ్ల తర్వాత చేసిన సోషియో ఫాంటసీ సినిమా కావడంతో అభిమానుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. విశ్వంభర కొత్త విడుదల తేదీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2026 సంక్రాంతికి చిరు-అనిల్ రావిపూడి సినిమా విడుదల కాబోతుంది. కనుక ఈ లోపు విశ్వంభర విడుదల చేయాలి, అది సాధ్యం కాకుంటే 2026 సమ్మర్ వరకు విశ్వంభర వెయిట్ చేయాల్సిందే.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.